






నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు 13


# యూరియా కోసం అన్నదాతల పడిగాపులు

▶▶ ఉదయం ఐదు గంటల నుండే బారులు ▶▶ నాలుగు గంటలు నిలబడిన అదే ఒక్క బస్తా ▶▶ యూరియ అందని రైతుల ఆందోళన



పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)ః అన్నధా తలకు యూరియ సమస్యలు తప్పడం లేదు. సంఘాలకు యూరియ వచ్చిందటే ఉదయం ఐదు గంటల నుండే బారులు తీరు తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుండి ఎరువుల సమస్య రైతన్నలు పట్టి పీడిస్తుందని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. వ్యవసాయమే సర్వస్వం అనే భావించే రైతన్నలు రాత్రి పగలు లెక్క చేయకుండా ఎరువుల కోసం బారులు తీరుతున్నారు. మిగతా 3లో

# ఎలక్షన్లలో ఇచ్చిన మాట కోసం బ్రిడ్జి మంజూరు

- రావి ర్యాల బ్రిడ్జి 3 కోట్ల 50 లక్షల రూపాయలతో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు: 22): మండల పరిధిలోని రావి ర్యాల లో సోమవారం నాడు స్థానిక షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ రావి ర్యాల లో బ్రిడ్జి నిర్మాణం కు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామములో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నేను ఎలక్షన్లలో ఇచ్చిన హామీని నెరవేర్చిననని, నాకు ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆయన తెలిపారు. నేను ఇంకా కొన్ని హామీలు ఇచ్చానని వాటిలో ఒక్కొక్కటి గా నెరవేరుస్తానని ఆయన అన్నారు. మిగతా 2లో

# భారీ వర్షాలతో జలమయమైన తుర్కయంజాల్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 22 ) : గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తుర్కయంజాల్ మాసాబ్‌చెరువు పొంగి పొర్లు తోంది. ఆదివారం రాత్రి కురి సిన భారీ వర్షానికి మాసబ్ చెరువు అలుగు నుంచి పెద్ద ఎత్తున నీరు దిగువకు పారు తోంది. వరద కారణంగా చెరువు దిగువన ఉన్న ఆపిల్ ఎవెన్యూ కాలనీకి రాకపోకలకు కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. తొర్రూరు -ఇం జాపూర్ మధ్య కల్వర్టుపైనుంచి పెద్ద ఎత్తున వరద పారు తోంది. దీంతో ఇరుగ్రామాల మధ్య రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. మిగతా 2లో

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

▶▶ "వందరోజుల ప్రణాళికలో కనీసం నాళాల్లో మట్టి, చెత్త తొలగించలేదు.."

▶▶ "బడంగ్ పేట్ పలు ప్రాంతాల్లో మాజీమంత్రి పర్యటన"



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): సోమవారం బడంగ్ పేట్ పలు ప్రాంతాల్లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అల్మాస్గూడ గ్రామం జైశంకర్ కాలనీ, సాయిరాం కాలనీ ముంపు ప్రాంతాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి స్వయంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...ముంపుకు గల అసలు కారణాలను పరిశీలించామని తెలిపారు. ముఖ్యంగా మున్సిపల్ సిబ్బంది అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో నాలాలను సకాలంలో శుభ్రం చేయకపోవడమే ప్రధాన సమస్యకు కారణమని స్పష్టం చేశారు. వర్షాలు పడ్డాక నాలాల దగ్గరికి వెళ్లి చూడటం కాదు, ముందుగానే మట్టి, చెత్త తొలగిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు అని ఎమ్మెల్యే ఘాటుగా వ్యాఖ్యానించారు. వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు హెచ్చరికలు ఇస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని తీవ్రంగా విమర్శించారు. తక్షణమే కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. మిగతా 2లో

# భూసేకరణకు డెడ్‌లైన్

అక్టోబర్‌లోగా పూర్తి చేసి రైతులకు పరిహారం చెల్లించండి : సీఎం రేవంత్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 22):సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారుల అథారిటీ ప్రాజెక్టులు, రీజనల్ రింగ్ రోడ్ పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఆర్‌డీసీ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు జిల్లాల కలెక్టర్లు సమావేశంలో పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తరపున కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ తదితరులు హాజరయ్యారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లను ఉద్దేశించి, అక్టోబర్ నెలాఖరుకల్లా భూసేకరణ పూర్తి చేసి రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# తాండూరులో వైద్యులనిర్లక్ష్యంతో బిడ్డతో సహా గర్భిణీ మృతి

- ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగిన బంధువులు - సీఎం సొంత జిల్లాలో హద్దు పద్దు లేదు



తాండూరు, మేజర్ న్యూస (సెప్టెంబర్ 22): వికారాబాద్ జిల్లా తాం డూరు టౌన్ లోని మాత శిశు ప్రభుత్వ అస్ప త్రిలో వైద్యుల నిర్లక్ష్యం మూలంగా సోమవారం నాడు కడుపులో ఉన్న బిడ్డ తో పాటు నిండు గర్భిణీ మృతి చెందింది. దీంతో అస్పత్రి ముందు ఆమె బంధువులు ఆందోళనకు దిగారు. మృతురాలు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... కొండంగల్ నియోజకవర్గం రావులపల్లీ గ్రామానికి చెందిన అఖీల (23)కు కర్ణాటక రాష్ట్రము లోని ఒక్క గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. తల్లీ గారి ఇంటికి వచ్చిన అఖీలకు నొప్పులు రావడంతో తాండూరు అస్పత్రికి తీసుక వచ్చారు. ఇక్కడి డాక్టర్స్ చికిత్స అందించడం తో తీవ్ర అశ్రద్ధ చేయడంతో ఆమె మృతి చెందింది. దీంతో మృతురాలి బంధువులు ఆందోళనకు దిగారు. డ్యూటీ డాక్టర్ పై చర్యలు తీసుకుంటామని ఆర్ ఎం ఓ హామీ ఇవ్వడం తో గొడవ సద్దుమణిగింది. ఇదిలా ఉండగా ఇక్కడి అస్పత్రిలో తరచుగా ఇలాంటి సంఘటన లు జరుగుతున్నాయి అని, ఐన ఎవరిపై ఎలాంటి చర్యలు ఉండడం లేదు అని పలువురు అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కూడా ఎన్ని ఘోరాలు జరిగిన దిక్కు మొక్కు ఉండడం లేదు అని సర్వత్రా విమర్శలు ఉన్నాయి.

## భారీ వర్షాలతో జలమయమైన తుర్కయంజాల్





**మొదటిపేజీ తరువాయి...** వరద ఎక్కువగా పారుతుండటంతో అటుగా వెళ్లిన కారు వరద తాకిడికి నీలల్లో కొట్టుకుపోయి కల్వర్టు దగ్గర ఇరుక్కుపోయింది.జేసీబీలు, క్రేన్ల సాయంతో కారును వెలికి తీశారు.అదే విధంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల కారణంగా అనేక కాలనీలు ఇప్పటికీ నీట మునిగే ఉన్నాయి.విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి వరద ప్రభావిత కాలనీల్లో పర్యటించి తగు సహాయక చర్యలతో పాటు బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ మరో రెండుమూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని ఆయన కోరారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు ముత్యాల లలిత కృష్ణ, ఏనుగు రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాసీల్దార్ రాజేందర్‌రెడ్డిని సన్మానించిన మాజీ జడ్పీటిసి



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): కేశంపేట తాసీల్దార్ రాజేందర్‌రెడ్డిని మాజీ జడ్పీటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి దంపతులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు తాసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలుకు పదోన్నతి



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:22): చౌదరి గూడెం మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ కు సోమవారం నాడు ఆమెకు పదోన్నతి పొందిన నని అమే ప్రకటనలో తెలిపారు. జయ శ్రీకాంత్ మాట్లాడుతూ జాతీయ బి సి సేన అధ్యక్షుడు బార్క కృష్ణ ఆధ్వర్యంలో పృట జయ శ్రీకాంత్ కు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా పదోన్నతి ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అమే తెలిపారు. నాకు ఇంత పెద్ద పదవి కేటాయించిన పెద్దలకు శ్రేయోభిలాషులకు మిత్రులకు నా కృతజ్ఞతలు తెలిపారు.%ఱ%. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, జిల్లా యువజన అధ్యక్షుడు పాలది శ్రీను, గిరిబాబు, మాధసి నర్సింలు, కత్తి చంద్ర సేకరప్పా, చంద్ర శేఖర్, మహిళా అధ్యక్షురాలు బస వరలక్ష్మి, సౌజన్య, వసంత, మమత, జక్కుల జలజ చౌదరి గూడెం మండల బి సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## షైన్ ఆన్ కార్ వాష్ సెంటర్‌ను ప్రారంభించిన ఏసీపీ కేపీవీ రాజు



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): యాచారం మండల కేంద్రంలో శ్రీ షైన్ ఆన్ కార్ వాష్ సెంటర్ ను ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని, స్వశక్తితో ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఏ ఏ రంగాల్లో ప్రావీణ్యం ఉందో ఆయా రంగాల్లో ముందుకు వెళ్తే ఫలితాలు సులభంగా అందుకోవచ్చున్నారు. శ్రీ షైన్ ఆన్ కార్ వాష్ సెంటర్ యజమాని భూపతి శివను అభినందించారు. ఈ కార్యక్రమం లో యాచారం సీఐ నందిశ్వర్ రెడ్డి, నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్, ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్, మాల మహానాడు జిల్లా నాయకుడు పెరుమాండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) : ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు వరమని, ఆపద కాలములో అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాటర్ బాబా అన్నారు. పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన కోరే లింగప్ప ఆనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకుడు బాబా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో బాధితుడికి రూ 32 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మంజూరైంది. సోమవారం బాధిత కుటుంబానికి చెక్కును ఆయన అందజేశారు.

## స్వశక్తితో యువత పైకి ఎదగాలి - రాజు నాయక్



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): ప్రతి రంగం లో యువత తమ ప్రావీణ్యం పెంపొందించుకోవాలని, స్వశక్తితో ముందుకు దూసుకెళ్లానని నంది వనపర్తి మాజీ సర్పంచ్ డా. రాజు నాయక్ అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రం లోని శ్రీ షైన్ ఆన్ కార్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవం లో ఆయన పాల్గొన్నారు. షైన్ ఆన్ యజమాని భూపతి శివను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేటి తరుణంలో యువత చురుగ్గా ఉండాలని, పరిజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాల వైపు దూసుకు వెళ్లాలని సూచించారు. ఆధునికతో ఆలోచన సరళి మార్చుకొని ముందుకు నడవాలని, ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, యువత ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందివనపర్తి నాయకులు కొండాపురం జంగయ్య, గౌర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం లేకుండా కందుకూరు పిఏసిఎస్ చైర్మన్‌ను ఎలా నియమించారు

### జిల్లా సహకార అధికారికి ఫిర్యాదు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): తమకు సమాచారం ఇవ్వకుండా, సత్తినేని వెంకట్ రామ్ రెడ్డి నీ కందుకూరు పీఏసీఎస్ చైర్మన్ గా ఎలా నియమించారని కోరుతూ మాజీ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మాజీ వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా సహకార అధికారి సుధాకర్ కు కందుకూరు సహకార సంఘం 11 మంది డైరెక్టర్లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సహకార సంఘం మాజీ చైర్మన్ దేవర శెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ.... 11 మంది డైరెక్టర్లు తమకు అనుకూలంగా ఉన్నారని వెంకట్ రామ్ రెడ్డి కి ఒక డైరెక్టర్ మాత్రమే అనుకూలంగా ఉన్నారని అలాంటిది తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కందుకూరు పీఐసీ చైర్మన్ గా వెంకట్ రామ్ రెడ్డి ని నియమించడానికి ఉత్తర్వులు ఎలా జారీ చేశారని ప్రశ్నించారు. . వెంకట్ రామ్ రెడ్డికి ఇచ్చిన చైర్మన్ పదవి రద్దుచేసి 11 మంది తమకు సపోర్టు ఉన్న డైరెక్టర్లను దృష్టిలో పెట్టుకొని చైర్మన్ పదవిని తమకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే న్యాయపరంగా పరిశీలిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం డైరెక్టర్ పొట్టి ఆనంద్, సురసాని శేఖర్ రెడ్డి, నర్ల నరసింహ, గౌర పర్వతాలు, గానుగ పేట అంజమ్మ, గౌర వెంకటేష్, కొరివి యశోద, తీగల జగదీశ్వర్ రెడ్డి, చందు నాయక్, పాల్గొన్నారు.

# ఎలక్షన్లలో ఇచ్చిన మాట కోసం బ్రిడ్జి మంజూరు

**మొదటిపేజీ తరువాయి...** నాకు ఈ మండలము అంటే నాకు ఎంతో గౌరవం ఎనలేని అభిమానం ఉందని ముందు నాకు రావి ర్యాల గ్రామం పుట్టి నీళ్లు లాంటిదని గ్రామంలో ఎవ్వరికైనా అపద వచ్చిన ఆదుకుంటానని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడత మంజూరీ చేశామని ఆయన తెలిపారు. ఇంకా విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని ఎవరు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే తెలిపారు. అరువు లైన ప్రతిఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ముందుకు సాగుతుందని ఇప్పుడు మీరందరూ మాతో సహకరించి వచ్చిన ప్రతి అవకాశమును ఉపయోగించు కొంటు ముందుకు సాగాలని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రైతులకు రుణ మాఫీ చేశామని, కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఇలా అన్ని హామీ లు నెరవేర్చే బాధ్యత నేనుతిసుకుంటానని ఆయన బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వేంద్రం పల్లి రాజు, కోందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డి, తాలూకా బి సి సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శివకుమార్, బాల్ రాజు, గోపాల్, మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి, నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య, నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, రామకృష్ణ, నిలయ్యా, జగన్, జంగయ్య, వీరన్న, బద్రప్పా, ఎల్లేస్వార్, పాద్మరం వేకటేశ్, కావాలి ఆంజనేయులు, వీరన్న పెట్ సలీమ్, మాజీ వైస్ చైర్మన్ బోడం పాటి చంద్రబాబు గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా కోసం అన్నదాతల పడిగాపులు


ఎరువులను తీసుకెళుతున్న రైతులు

**మొదటిపేజీ తరువాయి...** సోమవారం పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంకు 400లకు పైగా యూరియ బస్తాలు రాగ, రైతన్నలు ఎరువుల కోసం ఎదురు చుస్తున్నారు. కాని ప్రభుత్వం మాత్రం రైతుల గోస పట్టించుకోడం లేదని పలు గ్రామాల రైతులు మండి పడుతున్నారు. పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంకు సోమ వారం400ల బస్తాల పైగా యూరియ ఎరువులు రావడంతో మండలంలోని మారేపల్లితండా, మదనంతపూర్, మంబాపూర్, పెద్దేముల్, జనగాం, మారేపల్లి, గాజీపూర్, బుద్దారం ,రుద్రారం, గోపాల్‌పూర్, నాగులపల్లి, కందనెల్లి, కందనెల్లితండా, ఇందూరు, హన్మాపూర్, ఆత్మూర్, గోట్లపల్లి, గిర్మాపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు ఉదయం 6 గంటలకే ఎరువుల కోసం సుమారు 450 లకు పైగా రైతులు బారులు తీరారు.సుమారు నాలుగు గంటలకు పైగా వేయి ఉన్నారు. అధికారులు ఉదయం 9గంటల తరువాత రావడం ... అంతకు ముందే రైతులు ఎరువుల కోసం చెప్పుల లైన్ పెట్టి ఎరువుల కోసం బారులు తీరారు. అధికారులు మాత్రం ఒక్క పట్టా సాప్ బుక్, ఆధార్‌కార్డు పై ఒక్క యూరియ బస్తా ఇవ్వడంతో దీంతో రైతులు మండి పడుతున్నారు. ఇరువై రోజుల నుండి యూరియ కోసం బారులు తీస్తే ఒక్క బస్తా ఇస్తే ఏ పంటలకు ఎంతి ఎరువులు వేయాలని అంటున్నారు. మరి కొంత మంది రైతులకు ఎరువులు అందక పోవడంతో గొడవలకు దిగారు. వెంటనే మండల వ్యవసాయ అధికారి ప్రవీన్ ప్రీతమ్ కలిగించుకోని మళ్లీ ఎరువులు వచ్చిన వెంటనే మొదట మీకు ఇస్తామని చెప్పడంతో రైతులు అక్కడి నుండి వెళ్లిపోయారు. రెండు, మూడు రోజుల్లో ఎరువులు రాబోతుందని ఎఫ్ఎస్‌సీఎస్ మేనేజర్ మురళీగౌడ్ తెలియచేశారు. మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వం చాలి చాలని ఎరువులు అందచేయడంతో సరైన సమయానికి పంటలకు ఎరువులు వేయక, దిగుబడి రాక , లాగోడికి పెట్టిన అప్పులు ముప్పవుతున్నాయని అంటున్నారు. మార్కెట్లో ఎరువులు వచ్చిన కనీసం అధికారులకు కూడ సమాచరం లేకుండా విక్రయాలు జరుగుతు న్నాయని పలు గ్రామాల రైతులు అంటున్నారు. పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం, తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయాలు చేసిన అనుకున్నంత స్టాక్ లేక పోవడంతో బ్యాంకు సిబ్బంది నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చె యూరియ ఎరువులను ఒకే సారి 500 నుండి 1000 బస్తాల వరకు పంపిని చేస్తే రైతులకు కనీసం రెండు లేదా, మూడు బాస్తాలు అందేదని పలు గ్రామాల రైతులు అంటున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి రైతులకు ఎరువుల సమస్యలు రాకుండా చుడాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.


ఎరువుల కోసం చెప్పులు క్యూ పెట్టిన రైతులు

## జర్నలిస్టుల సంక్షేమానికి
# తనవంతు సహకారం

● జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న గ్రంథాలయ చైర్మెన్

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22)ః**
జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు సహకారం ఉంటుందని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈనెల 26న కందుకూర్‌లోని శుభం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించతలపెట్టిన టీడబ్ల్యూజేఎఫ్ 3వ మహాసభలకు సంబంధించిన గోడపత్రికను సోమవారం నగరంలోని ఆయన నివాసంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, ఆయా మండలాల పాత్రికేయులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. జర్నలిస్టులకు తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు శేరిబాయి గణేష్, వడ్ల శ్రీనివాస్‌చారి, టీడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షులు చేగూరి రాజు, పాత్రికేయులు వాసు, రఘునందన్‌గౌడ్, శ్రీధర్, జగదీశ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మర్పల్లి నుండి తిరుపతికి రైలు ప్రయాణం




మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్22) మర్పల్లి నుండి ప్రతి సోమ వారము తిరుపతికి రైలు సౌకర్యం ఉంటుందనీ తిరుపతికి వెళ్ళే భక్తులు రైలు సౌకర్యాన్ని ఉపయేగించుకోవలనీ మండల కేంద్ర నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు.. ఈ రైలు మహారాష్ట్ర లోని జాల్నా నుండి బైలుదేరి ప్రతిసోమవారము మర్పల్లికి ఉదయము 04 గంటలకు చేరుకుని మరుసటి రోజు సాయంత్రం 7.30 గంటలకు తిరుపతికి చేరుకుంటుందనీ వారు తెలిపారు.తిరుపతికి వెళ్ళే భక్తులు, ప్రయాణికులు,వ్యాపారవెత్తలు ఈ రైలు సౌకర్యాన్ని ఉపయేగించుకోవాలనీ వారు తెలిపారు. ఈసందర్భంగా మర్పల్లి నాయకులు రైల్వే సబ్బందికి శాలువాతో సత్కరిన్చరు.శేఖర్, మల్లేశ్‌యాదవ్, రంగారెడ్డి,పైలు నర్సిములు, వెంకటేశం, సంగమేశ్వర్, తదితరులు వీరేశం పాల్గోన్నారు.

# అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు..

● రాష్టంలో లంబాడీలపై జరుగుతున్న కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలి ● గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):
అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరాని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాదులో జరుగుతున్న నిరసన దీక్షకు వెళ్తున్న శ్రీనివాస్ నాయక్ ను తన నివాసం లాల్ సింగ్ తండాలో హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కుట్రలకు తంత్రాలు మరియు అసభ్య ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, సోయం బాపురావు లను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఇంటిముందు నిరసన ధర్నా మరియు వినతిపత్రం ఇవ్వడానికి రాజ్యాంగ బద్ధంగా వెళుతున్న సంఘ నాయకులను ఇలా అక్రమంగా హౌస్ అరెస్టు చేసే పోలీస్ స్టేషన్‌కి తీసుకురావడం చాలా దుర్మార్గం అని అన్నారు. బంజారా లంబాడి సుగాలిలు రాజ్యాంగ బద్ధంగానే ఎస్టి జాబితాలో చేర్చబడ్డారని 26 సంవత్సరాలు లంబాడీలే రిజర్వేషన్ కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకమీదట ఎవరైనా లంబాడీల జోలికి వస్తే ఊరుకునేది లేదని దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు. లేనియెడల గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బలరాం నాయక్, కుల్కచర్ల మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసులు అరెస్టు చేసిన గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్

# పొంగిపొర్లుతున్న జుంటుపల్లి ప్రాజెక్టు...


వరద ఉధృతికి నీట మునిగిన వరి పత్తి పంటలు



వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23):మండలం పరిధిలోని రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జుంటుపల్లి ప్రాజెక్టు పొంగిపొర్లుతుంది ఎన్నడూ లేని విధంగా ఈసారి భారీ ఎత్తున పొంగి పొర్లుతోంది.లోతట్టు ప్రాంతాలు పెర్కంపల్లి ఎన్కేపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు.జుంటుపల్లి, పెర్కంపల్లి ,ఎన్కేపల్లి గ్రామలకు వరదతో దాదాపు 100 ఎకరాల పంట నష్టం జరిగినట్టు రైతులు తెలిపారు. జుంటుపల్లి ప్రాజెక్టు పొంగడంతో వరద నీరు చేరడంతో వరి పత్తి నీటముంగిన పంటలు ఉధృతంగా ప్రవహించడంతో పగిడిపల్లి గ్రామ సమీపంలో నూతన నిర్మించిన బ్రిడ్జిపై వరద నీరు ప్రవహించడంతో కొడంగల్ నియోజకవర్గం నాగారం,రుద్రారం రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ బస్సు పూర్తిగా బంద్ అయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది అన్నారు.

# ప్రేమ్‌కుమార్‌గౌడ్ సేవలు అభినందనీయం

## ▶▶ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ▶▶ కొండారెడ్డిపల్లిలో మహిళలకు చీరల పంపిణీ




కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు కానం ప్రేమ్‌కుమార్‌గౌడ్ నిరుపేదలు, మహిళల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ప్రేమ్‌కుమార్‌గౌడ్ గ్రామంలోని 850 మంది మహిళలకు విజయదశమి పండుగ సందర్భంగా తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసిన చీరలను సోమవారం మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ప్రేమ్‌కుమార్‌గౌడ్ గ్రామంలో గత కొన్నేళ్లుగా సామాజిక సేవలను కొనసాగిస్తున్నారని, ఆపద సమయాల్లో నిరుపేదలకు ఆర్థిక సహాయం, మహిళలకు చీరలు పంపిణి కార్యక్రమాలు చాలా బాగున్నాయని కొనియాడారు. సమాజంలో ధనం ఉన్న వారి కన్నా గొప్ప మనస్సు ఉన్న వారే నిజమైన ధనవంతులని అంజయ్యయాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్‌గౌడ్‌ను బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట పీఏసీఎస్ చైర్మెన్ జగదీశ్వర్‌గౌడ్, మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ లక్ష్మీనారాయణగౌడ్, మాజీ జడ్పీటిసి పల్లె నర్సింగ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు మురళీధర్‌రెడ్డి, జమాల్‌ఖాన్, నవీన్‌కుమార్, తిరుమలరెడ్డి శ్రీనివాస్, శ్రీశైలంగౌడ్, అంజిరెడ్డి, అంజనేయులు, వెంకట్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, పల్లాటి లక్ష్మీనారాయణ, ధశరథ్, వెంకటేష్, మురళీమోహన్‌లతో పాటు గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22)ః శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవస్థానంలో, దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5గంటల నుండి పంచామృతాభిషేకం, పుణ్యవచన, రాత్రి 7గంటలకు మంగళహారతులు, సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి పల్లకీసేవలో భక్తులకు దర్శనమివ్వడంతో ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మర్మోగింది. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఆలయంలో పూజ కార్యక్రమాలు, పల్లకిసేవ కార్యక్రమాలు ఉంటాయని పూజారి వామానాచార్యులు తెలిపారు.

రచ్చబండ దుర్గామాత....

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం చేవెళ్ల రచ్చబండ దుర్గామాత అమ్మవారు మొదటి రోజు బాలత్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమివ్వడంతో భక్తులు, మహిళలు, గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మున్సిపల్ పరిధిలోని కేసారం వార్డులో మాజీ సర్పంచ్ కాసుల రమేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత మండపం వద్ద సోమవారం రాత్రి చేవెళ్ల మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండపం వద్ద బండారి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, భక్తులు దయానంద్‌గౌడ్, బురాన్ రాజు, చాకలి ప్రశాంత్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యశిబిరం



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): కందుకూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య శిభిరం నిర్వహించారు. స్వస్థనారి స్వసక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పవైద్యాధికారి డాక్టర్ గీత ఆధ్వర్యంలో శిభిరం నిర్వహించారు. ఆరోగ్య మహిళ, బలమైన కుటుంబ నిర్మాణం గురించి సూపర్ స్పెషాలిటీ వైద్యులచే మండలంలోని పలు గ్రామాలను మహిళలు, చిన్నారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నట్లు వైద్యాధికారి డాక్టర్ హుమేరా సుల్తానా తెలిపారు.ఇట్టి శిభిరంలో ప్రసూతి వైద్యనిపుణులు,జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్, జనరల్ సర్జన్, చెవి ముక్కు గొంతు, నిపుణులు, చర్మవాధి నిపుణులు మానసిక వైద్య నిపుణులుతో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్య పరీక్షలతో పాటు, రక్తపరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అఖిల,సీహెచ్ఓ రఫిక్, డిప్యూటీ పీఎంఓ సుదర్శన్, సూపర్‌వైజర్లు రఘు, శ్యామల,సిబ్బంది,ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బాలాపూర్ మండలం, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మామిడిపల్లి గ్రామ మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, ఎంతో నిష్టగా దుర్గామాత అమ్మవారిని అద్భుతంగా అలంకరించి మొదటి రోజు పూజలు చేశారు. ఈ సందర్భంగా శివసేన యూత్ సభ్యులు మాట్లాడుతూ. దేవి నవరాత్రులను పురస్కరించుకొని మామిడిపల్లి గ్రామంలో శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2014 నుండి గత తొమ్మిది సంవత్సరాలుగా దుర్గామాత అమ్మవారిని నెలకొల్పి దేవి నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అసోసియేషన్ సభ్యులు ఎంతో పవిత్రంగా అమ్మవారి దీక్షలో ఉండి, దుర్గామాతకు తొమ్మిది రోజుల పాటు రోజుకొక ప్రత్యేక అవతారంలో అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో లాల్ విజయ్ గౌడ్, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, ఈ రాజ్ కుమార్, లిక్కి ప్రశాంత్, రవితేజ, లాల్ శేఖర్, కె నందీశ్వర్, జి శ్రీనివాస్ గౌడ్, కే రంగనాథ్, జి సురేష్, వై యాదగిరి, ఈ సాయికుమార్, లిక్కి హేమంత్ ఉన్నారు.

## విడతల వారిగా గ్రామాభివృద్ధికి కృషి

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 22): కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, విడతల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని హైద్రాబాద్ టెక్నోస్కూల్ కాలనీలో డీఎంఫ్‌టీ నిధులు రూ.10 లక్షలతో అండర్ డ్రైనేజీ పనులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి శంకుస్థాపనచేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో మరిన్ని నిధులు తీసుకవచ్చి అభివృద్ధిలో భాగస్వామ్యం అవు తామని తెలిపారు. కార్యక్రమంలో కుమ్మరి కృష్ణయయ, సౌడపు శేఖర్ గౌడ్, బొక్క దేవేందర్‌రెడ్డి, బొక్క దామోదర్ రెడ్డి,బొక్క హన్‌మంత్‌రెడ్డి,సౌడపు జ్ఞానేశ్వర్ గౌడ్, మర్రి నర్సింహరెడ్డి, గదగూటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి డైరెక్టర్ శ్రీధర్‌రావుకి వినితి పత్రం



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)ః మణికొండ మున్సిపల్ పరిధిలోని ప్రస్తుతం కౌన్సిల్ కాలపరిమితి ముగిసిన తరువాత ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో రోజువారి కార్యాక్రమాలు జరుగుతున్న సందర్భంగా ప్రస్తుత పురపాలక సంఘం ఆఫీసును లాంకో హిల్స్ దగ్గర నిర్మిస్తున్న కొత్త భవణంలోకి మారుస్తారన్న ఉహాగాణాలు లేదా మణికొండ పురపాలక సంఘం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో లేక ఇతర కార్పొరేషన్‌లో విలీనం అయ్యే అవకాశం ఉన్నందున ముఖ్యమైన ఫైల్స్, డాక్యుమెంట్స్, ఇంజనీరింగ్ కాంట్రాక్టర్స్ సంబంధించిన ఫైల్స్, ఆస్తిపన్ను వివరాలు తదితర వివరాలు భద్రపచాల్సిన అవసం ఎంతైనా ఉన్నందున మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు సీతారాం దూళిపాళ నాయకులతో కలిసి ప్రత్యేక అధికారి డిప్యూటి డైరెక్టర్ శ్రీధర్‌రావుకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో నాయకులు కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, కిరణ్‌యాలల, సంగం శ్రీకాంత్, భానుచందర్, సుమనలిని, గోరుకంటి విఠల్, బాబురావు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ లోని కట్ట మైసమ్మ దేవాలయంలో స్థానిక మహిళలతో కలిసి ప్రత్యేక పూజలు చేయించిన మాజీ కార్పొరేటర్ పుష్పా శ్రీనివాస్ రెడ్డి.

# పెద్దేముల్‌లో తూతు మంత్రంగా ప్రజావాణి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22)॥ సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో జరిగిన ప్రజా వాణి కార్యక్రమం కార్యక్రమం తూతు మంత్రంగా కొనసాగింది. పూర్తి స్థాయిలో అధికారులు లేక కళ తప్పింది. మండల పరిషత్, ఉపాధి హమి, వ్యవసాయ, అంగన్‌వాడీ, మండల వనరుల కేంద్రం అధికారులు తప్ప ఎవరు హజరుకాలేదు. పూర్తి స్థాయిలో అన్ని శాఖల అధికారులు హజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలున్నా, పెద్దేముల్ మండలంలో ఐదు శాఖల అధికారులు తప్ప మిగిత శాఖల అధికారులు అసలుకే రావటం లేదు. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ ,అటవి శాఖ తో పాటు పలు శాఖల అధికారులు జాడ లేకుండా పోయారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. సోమవారం జరిగిన ప్రజా వాణిలో మండల వ్యవసాయ అధికారి ప్రవీన్ ప్రీతమ్, ఉపాధి హమి పోగ్రాం అధికారి నర్సిములు, అంగన్‌వాడీ సుప్రవైజర్ సునిత, మండల పరిషత్ ఆఫరేటర్ స్వరూప రాణీ, మండల వనరుల కేంద్రం ఆఫరేటర్ కృష్ణతో పాటు తదితరులు పాల్గొన్నారు. కాగ రెవెన్యూ శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు నామ మాత్రంగా అప్పు దప్పుడు హజరవుతున్నారని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. పలు ఆంశాల సంబందిత అధికారులకు పిర్యాదులు చేయాలన్న అధికారులు లేనిది ఎవరికి పిర్యాదు చేయాలని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు




స్పందించి ప్రజా వాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గోనేలా చర్యలు తీసుకోవడంతో పాటు రైతులు ప్రజా వాణిలో ఇచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కారం చేయాలని పలు గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# వైద్యం వికటించి చిన్నారి మృతి...

- ఆసుపత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన
- వైద్యుడుపై కేసు నమోదు
- క్లినిక్ సీజ్ చేసిన జిల్లా వైద్య అధికారులు



మేడిపల్లి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): వైద్యం వికటించి చిన్నారి మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ 13వ డివిజన్, దేవేందర్ నగర్ ఫేస్ 2లో జరిగింది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. పెయింటింగ్ పని చేసుకునే కొండ రాజు, భార్య లావణ్య ఇద్దరు పిల్లలతో సరూర్ నగర్‌లో నివాసం ఉంటున్నారు.పెద్ద పాప హసిని (6) డెంగీ పాజిటివ్, జాండిస్ ఎక్కువ ఉండటంతో వారికి తెలిసిన వారు బోడుప్పల్ దేవేందర్ నగర్ ఫేస్ 2లో వైద్యుడు బాల సిద్దులు బాగా చూస్తాడని చెప్పడంతో ఆదివారం అతని వద్దకు వైద్యం కోసం పాపని తీసుకువెళ్ళారు. ఇదే క్రమంలో డెంగ్యూ, పసిరికలు తగ్గిస్తానని చెప్పి వైద్యం అందిస్తుండగా గంటలోపే పాప మృతి చెందింది.దీంతో సత్య పాలి క్లినిక్ వద్ద బంధువులు ఆందోళనకు దిగారు.వైద్యుని నిర్లక్ష్యంతోనే పాప చనిపోయిందని ఆరోపిస్తున్నారు. ఆలోపతి వైద్యులు చేయవలసిన వైద్యం కొందరు డబ్బే ధ్యేయంగా తెలిసి తెలియని వైద్యం అందించడం తోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.హసిని తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి తెలిపారు.

జిల్లా వైద్యాధికారులు సత్యా పాలీ క్లినిక్ సెంటర్ ను సందర్శించి రిజిస్టర్ కాని క్లినిక్ అని,అక్కడ పీడియాట్రిక్, క్రిటికల్ కేర్ సదుపాయాలు లేవని, అలాగే అక్కడ పనిచేసిన వ్యక్తి తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్లో నమోదు పొందిన అర్హత కలిగిన వైద్యుడు కాదని తేలింది.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కింద కూడా అనుమతి లేకపోవడంతో సోమవారం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఇన్చార్జ్ డాక్టర్ ప్రణీత్, డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్స్టెన్షన్ మీడియా ఆఫీసర్ వసంత రెడ్డి కలిసి క్లినిక్‌ని సీజ్ చేసి సీల్ చేశారు.



# రాంపల్లి రూ.50 కోట్ల స్థలంపై సుబ్బారెడ్డి గుండాల దాడి!

- ఫేక్ డాక్యుమెంట్లతో కబ్జా యత్నం - బాధితులు ఆవేదన

కీసర, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 22): మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో మళ్లీ భూకబ్జా డ్రామా వెలుగులోకి వచ్చింది. సర్వేనెంబర్ 385లోని ఎకరా భూమిని పట్టాదారులు రజిత రెడ్డి, రేఖ రెడ్డిల నుండి లాక్కోవడానికి ప్రయత్నం జరుగుతుందని వారు సోమవారం మీడియాతో ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం %-% రాంపల్లి ప్రధాన రహదారి పక్కన ఉండడంతో ఆ భూమి విలువ సుమారు రూ.50 కోట్లు. ఈ స్థలాన్ని



సుబ్బారెడ్డి అనే వ్యక్తి నకిలీ పత్రాలు తయారు చేసి, 50 మంది గుండాలను వెంటబెట్టుకొని వచ్చి భయపెడుతున్నాడని చెప్పారు.

"మా స్థలంలోని ప్రహరీ గోడ, ఫ్రీ కాస్ట్ వాల్స్, చెట్లను ధ్వంసం చేసి మమ్మల్ని బెదిరింపులకు గురిచేస్తున్నారు. మాకు ఉన్న అసలైన దాక్యుమెంట్లు, పట్టాదారు పాసుబుక్స్ అన్ని ఉన్నా, మాపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ దాడి విషయంలో మేము పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశాం. మాకు న్యాయం చేయాలి" అని రజిత రెడ్డి, రేఖారెడ్డి వాపోయారు.

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి, కబ్జా దారుల నుండి తమ స్థలాన్ని రక్షించమని, న్యాయం చేయమని బాధితులు కోరారు.

# చెరువు గండిని పూడ్చిన గ్రామస్తులు...

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): కుల్కచర్ల మండలం పరిధిలోని సాల్వీడు గ్రామంలో కురిసిన భారీ వర్షాలకు దామెర్ల చెరువుకు. నీరు వచ్చి చేరడంతో గండి పడింది. అప్రమత్తమైన స్థానిక రైతులు తమ సొంత ఖర్చుతో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తీసుకుని వచ్చి గండిపడిన ప్రాంతాన్ని మట్టితో పూడ్చారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి పూర్తి మొత్తంలో చెరువుకు మరమ్మత్తులు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు గడుసు మహిపాల్, సున్నాలి హనుమంతు, మన్నే నర్సింలు, వెంకట నరిసింహులు, సున్నాలి అంజిలయ్య, సున్నాలి నర్సింలు, సున్నాలి వెంకటయ్య, మన్నే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి బర్త్ డే నేడే...

- హాజరు కానున్న ప్రముఖులు, పార్టీ శ్రేణులు, తదితరులు

తాండూరు,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విఫ్ మరియు ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను నేడు మంగళవా రం నాడు ఘనంగా జరుపు కోనున్నారు. హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లో గల పట్నం నివాసంలో ఈ వేడుకలను జరుపుకోనున్నారు. మహేందర్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగనున్నాయి.ప్రతి ఏటా మాదిరిగానే ఈ సారి కూడా ధూమ్ ధామ్‌గా ఏర్పాట్లు చేశారు.ఈ వేడుకలకు తాండూరు నియోజకవర్గంతో పాటు వికారాబాద్, పరిగి, షాబాదు, తదితరప్రాంతాల నుండి పార్టీ శ్రేణులు, తదితరులు పెద్ద ఎత్తున తరలి వెళ్లానున్నారు. ఉదయం పూట తమ నివాసం లో జరుపుకొని, మధ్యాహ్నం ప్రాంతంలో మొయినాబాద్‌లో గల ఒక్క ఫామ్ హౌస్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు మహేందర్ రెడ్డి వెళ్ళానున్నారు.



## మహిళను హత్య చేసిన నిందితుడు అరెస్ట్, రిమాండ్...

### తాండూరు సీఐ సంతోష్ కుమార్ వెల్లడి

తాండూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): తాండూరు పట్టణంలో రెండు రోజుల క్రితం పట్టపగలు ఒక్క మహిళను దారుణ ంగా హత్య చేసిన కేసు విషయంలో నిందితుడు పిచ్చ కుంట్ల వేంకటిని తాండూరు టౌన్ పోలీస్ లు సోమవారం నాడు అరెస్ట్ చేశారు.పద్మమ్మ అనే మహిళను పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని మేన అత్త ఐన పద్మమ్మను దారుణంగా హత్య చేశాడు. ఆమెను హత్య చేసి ఆమె దగ్గర ఉన్నబంగారు పుస్తెల తాడు, నల్ల పూసల దండను ఎత్తుకొని పారిపోయాడు.పోలీస్ లకు వచ్చిన సమాచారం మేరకు వెంటనే రంగంలో దిగారు.



నిందితుడు తాండూరు మండలం చింతామణి పట్నం గ్రామంలో ఉండగా తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి అరెస్ట్ చేసి, నిందితుని నుండి ఇనుప గొడ్డలి, టీవీఎస్ మోటార్ సైకిల్, బంగారూ పుస్తెల తాడు, నల్లపూసలదండను స్వాధీనం చేసుకొని, నిందితుని కోర్టులో హాజరు పరుచగా, న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించినట్లు టౌన్ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి...

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి
- ప్రజావాణికి 158 ఫిర్యాదులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 158 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ మంగీలాల్, లకు విన్నవిస్తూ ఫిర్యాదులు సమర్పించారు. అట్టి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. భూ సమస్య లు,ఆసరా పెన్షన్ లకు సంబంధించి పిర్యాదు లు వచ్చాయన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

★ సీపీఎం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేత ★పాల్గొన్న సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) : గ్రామంలో గత కొన్ని నెలలుగా నెలకొని ఉన్న పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ.. సోమవారం మండలంలోని తాళ్లపల్లి గూడ గ్రామ పంచాయతీ కార్యదర్శికి సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ మేరకు సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండి మురికి కాల్వలు శుభ్రం చేయకపోవడం వలన దోమలు, ఈగలు చెత్తా చెదారంతో దుర్వాసన విపరీతంగా పెరిగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి కాస మల్లేష్, నాయకులు నాగరాజు, శివ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దసరా కానుకగా 25లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లు

–బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22)ః దసరా పండుగ కానుకగా కేంద్ర ప్రభుత్వం 25లక్షల ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనుందని బీజేపీ యువనాయకులు, సామాజిక సేవకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ.... 25లక్షల ఉచిత ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్లు మహిళల ఆరోగ్య గౌరవానికి గొప్ప వరమని, దేశంలోని మహిళల సౌఖ్యానికి, ఆరోగ్యానికి ప్రధానమంత్రి మోడీ ఎల్లప్పుడు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. పీఎం ఉజ్వల యోజన, పీఎంయూవై కింద ఉచిత ఎల్‌పీజీ గ్యాస్ ఇవ్వనున్నట్లు కేంద్ర మంత్రి హరీదీప్‌సింగ్ పూరి ప్రకటించడం మహిళా శక్తికి గొప్ప వరమన్నారు. ఈ నిర్ణయం వల్ల దేశవ్యాప్తంగా ఉచిత గ్యాస్ కనెక్షన్ల సంఖ్య 10.60కోట్లకు చేరుతుందన్నారు. మహిళలు పొగారహిత వంట గధులు సురక్షితంగా వంటా చేయగలిగేలా ఉజ్వలయోజన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కేవలం వంటగ్యాస్ పథకం కాదని, మహిళల ఆరోగ్యం, గౌరవం, సాధికారతకు ప్రధానమంత్రి అందిస్తున్న మహత్తర బహుమతి అన్నారు. ప్రధాని మోడీ మహిళలను దుర్గాదేవిలా కొలుస్తారని అనడానికి నిదర్శమని, ప్రతి పేద కుటుంబం వంటగది వెలుగులతో నిండుతుందన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం పేద మహిళల జీవితాలలో వెలుగులు విరజిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేను సోషల్ మీడియాలో అవమానపరిచిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలని సిఐకి వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పై వాట్సాప్ గ్రూపు లో ఓ వీడియోను మార్ఫింగ్ చేసి, ఆయనను అవమానపరిచే విధంగా వ్యవహరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ జానకిరామ్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలకొండపల్లి చర్చా వేదిక అనే సోషల్ మీడియా గ్రూపులో వీడియోను మార్ఫింగ్ చేసి ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ నాయకుడు విజయ్ రాథోడ్ తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో హరిలాల్, సురేష్ నాయక్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## జగన్మాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలి

దుర్గామాత పూజలో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):ఆదిపరాశక్తి ఆ జగన్మాత చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టిపిసిసి కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి అన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బాలాపూర్ లోని వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత అమ్మవారిని సోమవారం అమరేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, కోటగిరి మున్నా, వేణు, వినోద్, కొండల్ తదితరులు అమరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయం కమిటీ సభ్యులు టేకుల శశిధర్ రెడ్డి అమరేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, సంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): దేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చింది. మండలంలోని అగర్మియాగుడలో 19 వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. కార్యక్రమంలో ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి, ఈర్లపల్లి కిరణ్ కుమార్ రెడ్డి, ఈర్లపల్లి దిలీప్ రెడ్డి, గోసుల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో యాచారంలో స్వచ్ఛ భారత్

యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22 ): సెప్టెంబర్ 17 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం యాచారం ప్రభుత్వ ఆస్పత్రిలో పరిసరాలు శుభ్రం చేశారు. ఆస్పత్రి నీళ్ల ట్యాంక్ ను కడిగి, ఆస్పత్రి ఆవరణంలో ఉన్నా చెత్త, చేదారాన్ని బీజేపీ నాయకులు, కార్యకర్తలు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశాభివృద్ధి తో పాటు, దేశ శుభ్రత ఎంతో ప్రధానమైన విషయం గా పరిగణలోకి తీసుకొని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, బీజేపీ సీనియర్ నాయకులు గోగికర్ రమేష్, ఆంబోజి



జగదీష్ యాదవ్, రాయికంటి విజయ్ కుమార్, దేవరకొండ ఈశ్వర్, నారి మల్ల రమేష్, గొరిగే బీరప్ప, పుప్పాల శాంతి కుమార్, నడికుడి కృష్ణ, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, పల్లపు రవి, పల్లపు విజయ్, జపాల శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలురైతులకు అందుబాటులో యూరియా జిల్లా వ్యవసాయ అధికారిణి ఉషా



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) : రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎలాంటి ఆందోళనలు చెందవద్దని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిని ఉషా అన్నారు.సోమవారం పట్టణ కేంద్రంలోని సింగల్ విండో, ఆగ్రోస్ ఎరువుల దుకాణాలను ఏడిఏ శోభారాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు యూరియా నిలువలు దస్త్రాలను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరాల మేరకు అందించాలని సూచించారు. కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందుల గురి చేయవద్దని స్థానిక అధికారులు యూరియా నిల్వలను పరిశీలన చేయాలని అన్నారు. ఆమనగల్లు మండలానికి 40 టన్నులు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని కడ్తాల్, తలకొండపల్లి ,మాడుగుల మండలాల్లో ప్రతి మండలానికి 50 టన్నుల చొప్పున యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దు సాగుకు అనుగుణంగా యూరియా సరఫరా సకాలంలో చేపట్టడం జరుగుతుందని, రైతులు అవసరం మేరకే కొనుగోలు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం గత పది రోజుల నుంచి రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టిందని కాబట్టి రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దని కోరారు. ఈ కార్య క్రమంలో ఏవో కవిత ఏఈవోలు శ్రీకాంత్ రెడ్డి, మీనాక్షి, గాయత్రి, డీలర్లు పాల్గొన్నారు.

## సమస్యలను త్వరగా పరిష్కరించండి

– తాసీల్దార్ రాజేందర్‌రెడ్డిని కోరిన కాంగ్రెస్ నాయకులు



కేశంపేట, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): కేశంపేట మండలంలోని రెవెన్యూ, రేషన్‌కార్డుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం తాసీల్దార్ రాజేందర్‌రెడ్డిని కోరారు. సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న కారణంగా మండల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలకు తొందగా పరిష్కరించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, గిరియాదవ్, కరుణాకర్‌రెడ్డి, పర్వతాలు, హరీష్‌రెడ్డి తదితరులున్నారు.

## దేవాలయానికి నక్షత్ర హారతి అందజేత



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 22): మండల కేంద్రంలోని శ్రీ పంచలింగేశ్వర స్వామి దేవాలయానికి సోమవారం మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, శివజ్యోతి దంపతులు నక్షత్ర హరతిని అందజేశారు. దేవాలయ పూజారి రవి కుమార్‌కు నక్షత్ర హరతిని గ్రామస్థుల సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో పటేల్ వీరన్న, శివానందం, జంగం బుచ్చిలింగం, పటేల్ ప్రవీణ్, మల్లేష్, కొండ మల్లేష్, తమ్మళి సుధాకర్, బస్వరాజ్, గొంగళ్ల సంజీవ్‌కుమార్, యాదయ్య, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో పేదలకు లాభం...

**● జాతీయ రహదారుల పనులను తామే చేస్తున్నట్లు పరిగి ఎమ్మెల్యే చెప్పుకోవడం హాస్యాస్పదం ● చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) :** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేదలకు ఊరటనిచ్చిందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ ఆర్అండ్బి అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో అధిక పన్నుల భారంతో వ్యాపారులు జీఎస్టీ ఎగ్గొట్టేవారని, ఇప్పుడు రేట్లు తగ్గడంతో తప్పనిసరిగా చెల్లించే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులపై భారం తగ్గిందని, రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా కొనుగోళ్లు పెరిగి మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందని వివరించారు. ఈ నిర్ణయం ప్రజల్లో సానుకూల వాతావరణం సృష్టించిందని, ప్రతి ఒక్కరికీ ఈ విషయం చేరేలా మీడియా కృషి చేయాలని ఆయన సూచించారు. రాజకీయ కోణంలో కాకుండా ప్రజల ప్రయోజన దృష్ట్యా ఈ నిర్ణయాన్ని చూడాలని ఆయన పిలుపునిచ్చారు. కొన్ని శక్తులు కులం, జాతి పేరుతో విభజన సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. నార్త్ ఇండియన్ – సౌత్ ఇండియన్ పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని ఎవ్వరూ నమ్మవద్దని హెచ్చరించారు. రీజనల్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అలైన్మెంట్ మార్పుపై ఎంపీ హాట్ కామెంట్స్ చేశారు. గత ఎంపీ భూములు కోల్పోవడమే మార్పుకు కారణమని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట వింటున్నారని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం వినడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని అభివృద్ధి పనులను తానే తెచ్చుకుంటున్నట్టు రామ్మోహన్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి.

**లిభూ సేకరణ సమస్యలతో రైల్వే క్రాసింగ్ నిర్మాణం ఆలస్యం.....**

వికారాబాద్ – తాండూరు రోడ్డులోని రామయ్యగూడ వద్ద రైల్వే క్రాసింగ్ నిర్మాణం భూ సేకరణ సమస్యలతో నిలిచిపోయిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వకపోవడం వల్ల బిడ్జీల నిర్మాణం ఆలస్యం అవుతోందని, భూ సేకరణ జరిగితే వెంటనే పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిఎస్టి జిల్లా కన్వీనర్ వెన్నె ఈశ్వరప్ప, వికారాబాద్ బిజెపి నియోజకవర్గ కోఆర్డినేటర్, దిశా కమిటీ మెంబర్ వడ్ల నందు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. శివరాజ్, యు. రమేష్ కుమార్, నాయకులు కే.వివేకానంద రెడ్డి, పాండు గౌడ్,యాష్కీ శిరీష, పోకల సతీష్,నరోత్తం రెడ్డి, కృష్ణ ముదిరాజ్, అమరేందర్ రెడ్డి, అనిల్ యాదవ్, సాయి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డికి అవమానం....**

కాగా చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి లేకుండానే ప్రారంభించారు. మీడియా సమావేశం జరుగుతుండగా చివర్ లో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అక్కడకు చేరుకున్నారు. మీడియా సమావేశం ముగిసిన తరువాత నాయకులంతా లోపలికి రావాలని స్థానిక నాయకులు పేర్కోనడంతో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి తదితరులు లోపలికి వెళుతుండగా బయటే ఉండాలని ఎంపి విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. దీంతో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి బయటే ఉండగా గది లోపల స్థానిక నాయకులతో ఎంపి విశ్వేశ్వర్ రెడ్డి సమావేశమయ్యారు. తనకు మాట్లాడనికే సమయం ఇవ్వాలని జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని కోరగా తాను తిరుపతికి వెళ్లాలని వెళ్లిపోయారు.



అంతర్గత నాయకుల సమావేశానికి రానివ్వకపోవడంతో గది బయట నిల్చున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి..

# వడ్డెర భవన నిర్మాణానికి కృషి చేయాలని వినతి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):** వడ్డెర భవన నిర్మాణానికి కృషి చేయాలని ఉమ్మడి కుల్కచర్ల మండల వడ్డెర సంఘం నాయకులు డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ను కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా భీంరెడ్డి, ఆంజనేయులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని వడ్డెర భవన నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వడ్డెర భవన నిర్మాణానికి వినతి పత్రం అందిస్తున్న సంఘం నాయకులు

# విద్యార్థి మృతిపై కళాశాల ముందు ఓయూ జేఏసి ధర్నా

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) :** పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ సమీపంలోని ఓ వసతి గృహంలో ఉంటున్న సాయి తేజ అనే విద్యార్థి ఆదివారం ఆత్మహత్య చేసుకోవడంతో ఓయూ జేఏసి, బిసి సంక్షేమ సంఘం నాయకులు కళాశాల ముందు సోమవారం ధర్నా చేశారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని, మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని, కళాశాల యాజమాన్యానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేయడంతోనే సాయితేజ మృతి చెందాడని వారు ఆరోపించారు. వీరిని పోచారం ఐటి కారిడార్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

**విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యానికి సంబంధం లేదు**
**– ప్రిన్సిపాల్ జనార్థన్**

వసతి గృహంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి సాయి తేజ పట్ల కుటుంబ సభ్యులకు కళాశాల యాజమాన్యం ప్రగాడ సానుభూతి తెలిపారు. సాయితేజ



మృతి కారణమైన బండారి చిన్న బాబు అనే విద్యార్థి గత విద్యా సంవత్సరం హాజరు శాతం తక్కువగా ఉండడంతో డిటైన్ అయ్యాడని అన్నారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

# మిల్లు కట్టకుండా కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లింపు

**● సహకార సంఘంలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి ● బిఆర్ఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ● జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు**



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 22):** మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అవినీతిపై విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పత్రికలలో వచ్చిన కథనాలు వచ్చిన సందర్భంగా యాలాల్ మండల్ పిఎసిఎస్ సీఈవో చైర్మన్‌లపై అవినీతి ఆరోపణలు రావడం జరిగింది అన్నారు. 54 లక్షల రూపాయలతో మండలంలో ప్రభుత్వం రైస్ మిల్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయగా వాటిని వినియోగించకుండానే రైస్ మిల్ ఏర్పాటు చేయకుండానే డబ్బులు కట్టబెట్టారని అన్నారు. ఈ విషయంపై విచారణ చేపట్టి అవినీతి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రెడ్డి, కృష్ణ,కుమార్ ,వెంకటయ్య,ఆనంద్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జోడిమెట్ల వద్ద నాలా సమస్యలను పరిష్కారించాలంటూ ఇరగేషన్ ఏఈకి వినతి



**ఘటికేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) :** పోచారం మున్సిపాలిటీ పరిధి జోడిమెట్ల వద్ద ఉన్న నాలా సమస్యను పరిష్కరించాలని సోమవారం ఇరిగేషన్ ఏఈ పరమేష్‌కు మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, స్థానిక ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఇట్టి సమస్యపై పలుమార్లు అధికారులకు పిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడం లేదని, అధికారులు వెంటనే స్పందించి వర్షనీరు వెళ్ళిపోయే విధంగా నాలా సమస్యను పరిష్కరించాలని, లేదంటే స్థానిక ప్రజలతో కలసి ఆంధోళన చేపట్టాల్సి ఉంటుందని మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల బుచ్చిరెడ్డి, దాసరి శంకర్ గౌడ్, సామల సందీప్ రెడ్డి, పోచిరెడ్డి, శ్రీశైలం గౌడ్, బద్దం యాదగిరి రెడ్డి, గవ్వల రాములు, ఆకిటి కృష్ణా రెడ్డి, శివరామ్, బాలయ్య, వెంకట రెడ్డి, జాటాత్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి**



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):** మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ బస్ స్టాప్ వద్ద హనుమాన్ ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు గణపతి పూజ, పుణ్యవచనం, నవగ్రహ పూజ, కలశ స్థాపన పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలియాబాద్ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పాల్గొన్న వారిలో ఏం.మధుసూదన్ రెడ్డి, ఎం.నరసింహ, ఏ. కార్తీక్, బి, రాజు, వి. సంజీవరెడ్డి, గాదె కుమార్ ఉన్నారు.

## సీనియర్స్ వేదింపులు తాళలేక
# ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య..

**• ఫుల్‌గా మద్యం సేవించి బార్ బిల్ కట్టాలని ఒత్తిడి • నిందుతులపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసిన పోలీసులు**

మేడిపల్లి ,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 22): సీనియర్స్ వేదింపులు తాళలేక ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నారపల్లిలో చోటు చేసుకుంది. పోలీసులు,తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.... ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం లక్కారంకు చెందిన జాదవ్ సాయి తేజ నారపల్లిలోని సిద్దార్ద ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. సీనియర్లు మద్యం తాగించాలని బలవంతంగా సాయి తేజని బారుకు తీసుకువెళ్లి సీనియర్లు ఫుల్‌గా మద్యం సేవించి అనంతరం 10 వేల రూపాయల బిల్లు కట్టాలని సాయి తేజపై చిన్నబాబుతో పాటు ఎనిమిది మంది ఒత్తిడి చేయడంతో సీనియర్ల వేధింపులు తట్టుకోలేక నారాపల్లిలోని మధు బాయ్స్ హాస్టల్ లో తన రూమ్కెళ్ళి మనస్థాపం చెంది ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ నిర్వాహకులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఎనిమిది మందిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసినట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.నిందుతుల కోసం ప్రత్యేక బృందలను ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.సీనియర్లు ర్యాగింగ్ చేయడం వల్లే సాయి ఆత్మహత్య చేసుకున్నాడని తోటి స్నేహితులు మేడిపల్లి పోలీస్ స్టేషన్ ముందు బైటాయించి ఆత్మహత్యకు గల కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దర్నా పోలీస్ స్టేషన్



ఎదురుగా ధర్నాకు దిగగా పోలీస్ లు నచ్చజెప్పడంతో శాంతించిన వారు ధర్నా విరమించుకొని వెళ్ళిపోయారు.

# ఎన్‌సీసీలో గోల్డ్‌మెడల్ సాధించిన శ్రియ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22):

షాద్‌నగర్ పట్టణంలోని ఎంజడ్‌సీ కళాశాల డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థిని వాడ్య శ్రియ ఎన్‌సీసీలో అద్భుతమైన ప్రతిభను కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించింది. ఇటీవల నిర్వహించిన 7 (టి) గర్ల్స్ బటాలియన్ ఎన్‌సీసీ సీఏటిసీ శిబిరంలో 120 మంది కేడెట్లకు క్యాంపు సీనియర్‌గా భాధ్యతలు నిర్వహించి అద్భుతమైన ప్రతిభను కనబరిచింది. ఉత్తమ ప్రతిభను కనబరిచిన శ్రియకు ఎన్‌సీసీ లెఫ్టినెంట్ డాక్టర్ రూప చేతుల మీదుగా బంగారు పథకం సాధించడం పట్ల కళాశాల కేర్‌టేకర్‌గా వ్యవహారిస్తున్న ఫిజిక్స్ అధ్యాపకురాలు విజయతో పాటు అధ్యాపకులు, కుటుంబసభ్యులు, బంధువులు శ్రియను అభినందించారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## • ఎమ్మెల్యే వీర్లపలి శంకర్



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 22):**
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటి చైర్మెన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి కొందుర్గు మండలంలో ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నెరవేర్చడం జరుగుతుందని అన్నారు. మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన నలుగురికి, మండల కేంద్రానికి చెందిన ఆరు మందికి లాలాపేట్ గ్రామానికి చెందిన నలుగురికి, ఆగిర్యాల, పర్వతాపూర్, పులుసుమామిడి, తంగళ్లపల్లి, అయోధ్యాపూర్‌తాండలకు చెందిన ఒక్కొక్కరికి చోప్పున మొత్తం 7లక్షల 41వెయ్యి 500 రూపాయల చెక్కులను 19 మంది లబ్దిదారులకు అందజేశారు.

కార్యక్రమంలో తహాశీల్దార్ ఆజం అలీ, డిప్యూటి తహాశీల్దార్ రాకేష్, పిఏసిఎస్ చైర్మెన్ సి దామోదర్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ కావలి యాదయ్య, శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు బి రవి, నాయకులు సయ్యద్ సాధిక్, కె రాములు గౌడ్, ఎండి ఫయిమోద్దిన్, బి గోవర్ధన్ గౌడ్, బి మల్లేష్ గౌడ్, బి నరేందర్, పురుషోత్తంరెడ్డి, మహేందర్, బి మాణయ్య, జిబి కృష్ణ, నర్సింలు, బి యాదయ్య, ఈ బుచ్చయ్య గౌడ్, పి రాజు గౌడ్, డి శ్రీను, జి సుదర్శన్ గౌడ్, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్‌లో చిన్నారి హాసిని విషాద మరణం...

**● అర్హత లేని వ్యక్తి వద్ద చికిత్స.. క్లినిక్ సీజ్ చేసిన అధికారులు ● ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్యం: డిఎం హెచ్వో డా.ఉమా గౌరి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 22):**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బోడుప్పల్ ప్రాంతానికి చెందిన చిన్నారి హాసిని (7 ఏళ్లు) అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం తీసుకెళ్లిన క్లినిక్‌లో అర్హత లేని వ్యక్తి నిర్లక్ష్య వైఖరి కారణంగా దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయింది.

వివరాల్లోకి వెళ్తే, హాసిని జ్వరం, బలహీనతలతో బాధపడుతుండగా తల్లిదండ్రులు కొండరాజు, లావణ్య ఆందోళనతో రిజిస్టర్ కాని సత్యా పాలీ క్లినిక్ వద్ద చ. బాలసిద్ధులు అనే అర్హత లేని వ్యక్తిని సంప్రదించారు. 21న మధ్యాహ్నం పరిస్థితి విషమించడంతో క్లినిక్‌కి తీసుకెళ్లగా, ఎంటరిక్ ఫీవర్, వైరల్ హెపటైటిస్ అని నిర్ధారించి తగిన సదుపాయాలు లేని చోటే చికిత్స కొనసాగించారు. ఆ సమయంలో చిన్నారికి రక్త వాంతులు రావడంతో అత్యవసర స్థితి ఏర్పడినా, పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని బదులుగా "అక్కడ ఖర్చు ఎక్కువ అవుతుంది" అంటూ తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించారు. సాయంత్రం 5.30 గంటలకు చిన్నారి మృతి చెందింది.

తరువాతి విచారణలో సత్యా పాలీ క్లినిక్ రిజిస్టర్ కాని క్లినిక్ అని, పీడియాట్రిక్ లేదా క్రిటికల్ కేర్ సదుపాయాలు లేవని, అక్కడ పనిచేసిన వ్యక్తి తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌లో నమోదు పొందిన వైద్యుడు కాదని తేలింది. దీనిపై డాక్టర్ ప్రణీత్ (అర్బన్ పిహెచ్సి ఇన్‌చార్జ్), డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎక్స్‌టెన్షన్ మీడియా ఆఫీసర్ వసంత రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 22న, క్లినిక్‌ను సీజ్ చేసి సీల్ చేశారు.

**ప్రజలకు ఉచిత వైద్యం**
**- డీఎంహెచ్ఓ డా.ఉమా గౌరి సూచన:**



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సి. ఉమా గౌరి మాట్లాడుతూ, "ప్రభుత్వం అన్ని వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 48 పిహెచ్సీలు, 112 బస్తీ దవాఖానాలు, 73 పల్లె దవాఖానాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, సిహెచ్సీలు




ప్రజల సేవలో అందుబాటులో ఉన్నాయి. తెలంగాణ డయాగ్నస్టిక్ సర్వీసుల ద్వారా రక్త నమూనాలు, ల్యాబ్ పరీక్షలు, మందులు, వైద్య సంప్రదింపులు ఉచితంగా జరుగుతున్నాయి" అని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని, అర్హత లేని వ్యక్తుల వద్దకు వెళ్లి ప్రాణాలపైన ముప్పు తెచ్చుకోకూడదని విజ్ఞప్తి చేశారు.

అదనంగా, సమీపంలోని ఆరోగ్య కేంద్రాల వివరాలు తెలుసుకోవడానికి జిల్లా కాల్ సెంటర్ నంబర్ 9492409781 ద్వారా సమాచారం పొందవచ్చని తెలిపారు.

# పీర్జాదిగూడ పలు డివిజన్లలో అభివృద్ధి పనులు ప్రారంభం...

**●15 కోట్ల తో 3వ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు**
**● 5వ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులు**
**● ముఖ్య అతిదిగా పాల్గొన్న మాజి మేయర్ అమర్ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి,**

మేడిపల్లి ,మేజర్ న్యూస్( సెప్టెంబర్22):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని 3,5వ డివిజన్ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నగర మాజీ మేయర్ అమర్ సింగ్ స్థానిక మాజీ కార్పొరేటర్లు శారద ఈశ్వర్ రెడ్డి,బొడిగె స్వాతికృష్ణ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాలనీల ప్రజలు సరైన సదుపాయాలు లేకపోవడం వలన ఎన్నో ఇబ్బందులు పడ్డారని,ఈ పనులు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పౌర సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 3 వ డివిజన్ పరిధిలో పలు కాలని లకు సుమారు రూ.15 కోట్ల వ్యయంతో భూగర్భ డ్రైనేజ్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు.అలాగే 5వ డివిజన్ బీపీఎమ్, గ్రీన్ ల్యాండ్స్ కాలనీ రోడ్ నెం.1,2,3లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. సీసీ రోడ్డులతో కనెక్టివిటీతో పాటు ఆధునిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందించబడుతుందని దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని



పేర్కొన్నారు.కాలనీ అభివృద్ధికి కృతసంకల్పంతో సమిష్టిగా పనిచేస్తున్న ప్రయత్నాన్ని కాలనీ వాసులు నేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి,బొడిగే కృష్ణ గౌడ్,హైహింద్ గౌడ్,సుదర్శన్ రెడ్డి,బోడిగే ఉదయ్ రాజ్ గౌడ్, చిలుముల అజయ్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ మెగా హెల్త్ క్యాంప్...

**వైద్యాధికారి రజిత**

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):** ఉచిత హెల్త్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దోమ మండల వైద్యాధికారి రజిత పేర్కొన్నారు. సోమవారం దోమ మండల కేంద్రంలో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో ఆయా గ్రామాల నుంచి దాదాపు 230 మంది రోగులు పాల్గొనగా వారికి వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆయా గ్రామాలలో ప్రజలు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ కేసులతో బాధపడుతున్నారని, వారికి తగిన వైద్యం అందిస్తు మందులను సరఫరా చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు తాము నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా గర్భిణిలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రసవాలను సైతం మండల వైద్య కేంద్రంలోనే నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణి స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అఖిల్ , డాక్టర్ సాయి, పల్లె దవఖాన మెడికల్ ఆఫీసర్లు, సిహెచ్ఓ విజయలక్ష్మి, ఎంపిహెచ్ ఈఓ ప్రభు లింగం, సూపర్వైజర్లు,యం ఎల్ ఏచ్ పి ఎస్, పి ఏచ్ సి సిబ్బంది ఏఎన్ఎంలు లు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.





# మేడ్చల్ కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మ సందడి

**బతుకమ్మ ఆడిన అదనపు కలెక్టర్లు - మహిళా సిబ్బంది**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 22):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం బతుకమ్మ పండుగ ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన తొమ్మిది రోజుల వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణం పూల రంగులతో అలరారింది. జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి బతుకమ్మలకు కొబ్బరికాయలు కొట్టి వేడుకలను ప్రారంభించారు. అనంతరం మహిళా అధికారులతో కలిసి బతుకమ్మ ఆడారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ మహిళలు పాటలు పాడుతూ ఆడిపాడారు. సాంస్కృతిక సారధులు పాడిన బతుకమ్మ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో డీఆర్డీఓ సాంబశివరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, వివిధ శాఖల మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మేడ్చల్-మల్కాజ్‌గిరి కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా.. శివకుమార్ తాళ్లపల్లి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,**
**మేజర్ న్యూస్( సెప్టెంబర్ 22):**
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టుతో పాటు సమానమైన కేడర్ కలిగిన కోర్టులకు శివకుమార్ తాళ్లపల్లి, న్యాయవాది, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వం తరపున సివిల్ కేసులను పరిశీలించడానికి, సమర్ధవంతమైన వాదనలు వినిపించడానికి ఆయనకు బాధ్యతలు అప్పగించాయి. జిల్లా కోర్టు పరిధిలో ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడే దిశగా తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది..

# జగ్గంగూడ క్రీడా ప్రాంగణం అందుబాటులోకి తీసుకురావాలని... గ్రామ ప్రజల వినతిపత్రం



**షామిర్ పేట, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 22):**
మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జగ్గంగూడ గ్రామ ప్రజలు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలోని క్రీడా ప్రాంగణం కోర్టు కేసు కారణంగా స్టే ఆర్డర్‌లో ఉండటంతో మహిళలు బతుకమ్మలు ఆడుకోవడం, యువకులు క్రీడలు ఆడుకోవడం సాధ్యంకాకపోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు స్టే వేకేట్ చేయించి ప్రాంగణాన్ని గ్రామ ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధిక గుప్తాని కోరారు. అదే విధంగా మూడుచింతలపల్లి ఎమ్మార్వోకు, మున్సిపల్ కమిషనర్‌కు కూడా వినతిపత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు గూడ భూపాల్ రెడ్డి, తోకల అనిల్ రెడ్డి, తోకల ధర్మ రెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, జింకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శంకర్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:22): చౌదరి గూడెం లో నీ తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నాడు తహశీల్దార్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, శాధీ ముబరక్ చెక్కుల పంపిణీ చేశారు. అలాగే సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడ ఎమ్మెల్యే శంకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్ టి. తహశీల్దార్ భాస్కర్, అర్ ఐ కలిం, సిబ్బంది, సింగిల్ విండో చర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, కృష్ణారెడ్డి, వెంకట నర్సింహారెడ్డి, సత్యనారాయణ రెడ్డి. చంద్రశేఖర్, ఏళ్ళేస్వర్, కావాలి వెంకటేశ్, భాస్కర్, చందు నాయక్, పొట్ల లక్ష్మణ్, నర్సింలు గౌడ్, రాజు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మల పల్లి గ్రామానికి మేమున్నాం, అని ముందుకు వచ్చిన వారసులు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:22): మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామములో ఏ అపద వచ్చిన నేనున్నానని సలీమ్ పటేల్ ఉన్నప్పుడు గ్రామానికి ఏ లాంటి కార్యక్రమాలు ఉన్నా నేనున్నానని ముందుకొచ్చి పలు సమస్యలను పరిష్కరించారు. ఆయన మరణానంతరం మేము ఉన్నామని అజమ్ పటేల్ తెలిపారు. సోమవారం నాడు ఉదయం గ్రామంలో నీ అన్ని విద్యుత్ స్థంబాల కు ఎలిడి బల్బులను సలీమ్ పటేల్ వారసులు కుమారుడు అజమ్ పటేల్, సానా సలీమ్ పటేల్, ఎం ఎ. హర్షద్ గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌజన్య రెడ్డి కి గ్రామంలో ఎన్ని స్థంబాలు ఉన్నాయో అన్ని స్థంబాల కు లైట్లు ఏర్పాటు చెయ్యండి అని ఆమె కు ఇవ్వడం జరిగిందని హర్షద్, అజమ్ పటేల్ తెలిపారు. హర్షద్ మాట్లాడుతూ గ్రామములో నేటి నుంచి అంబబావాని పూజలు ఉన్నాయని అలాగే సాయంత్రం పూట మహిళలు బతుకమ్మ పండుగను జరుపుకుంటారు అని ఆయన అన్నారు. ఆజం పటేల్ మాట్లాడుతూ మానాన్నగారు బ్రతికి ఉన్నప్పుడు గ్రామానికి ఎన్నో సేవలు చేశారు అని ఆయన అన్నారు. ఆ సేవలు మరువలేనివి అలాగే మేము అతని వారసులం ఉన్నామని మేముకుడ సైతం గ్రామాభివృద్ధికి మా వంతు కృషి చేయాలని సంకల్పం తో ఉన్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం విజయ దశమి



దసరా పండుగ ను పురస్కరించుకొని గ్రామాలలో నీ అన్ని విద్యుత్ స్థంబాల కు లైట్లు ఏర్పాటు చెయ్యండి అని ఆయన స్వంత డబ్బుతో విధి లైట్లు బిగించడం జరిగిందని ఆయన తెలిపారు. మొత్తం మీద గ్రామంలో విధి లైట్లు వేసినందుకు గ్రామ పెద్దలు మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బంగారు అంజయ్య, గొల్ల బాలయ్య, ఎం డీ. లైన్, బంగారు శ్రీధర్, సాకలి శ్రీను, బంగారు పాపయ్య, కృష్ణయ్య, పిట్ట జంగయ్య లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై అధికారుల అలసత్వం

**"పెద్దలకు ఒక నిబంధన పేదలకు మరో నిబంధన?"**

**"అనుమతులకు మించి నిర్మాణాలు"**

**"ఔట్సోరింగ్ ఉద్యోగులు చూసి చూడనట్లు, తూతూ మంత్రంగా వ్యవహారం.."**



బాలాపూర్, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 22): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ అక్రమ నిర్మాణాలకు చిరునామాగా మారిందని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ కట్టడాలకు అధికారుల... పర్మిషన్ మూడే, కానీ అంతస్తులు నలుగే, ఐదు, ఆరు పైనే..!టౌన్ ప్లానింగ్ నిద్రలో.. కమిషనర్ మౌనంలో.. ప్రజల ప్రాణాలు పణంగా పెట్టి సాగుతున్న అక్రమ నిర్మాణం. బడంగ్ పేట్ లోఅక్రమ కట్టడాలు ఎలాంటి అడ్డుగోడలు లేకుండా పెరిగిపోతున్నాయి. భవన నిర్మాణానికి కేవలం మూడంతస్తులకే పర్మిషన్ ఇచ్చి ఉంటే, 4,5,6 అంతస్తు వరకు విస్తరిస్తూ పక్కా నిర్మాణం జరుగుతోంది. ఇది బహిరంగంగా చట్టాలపై ధిక్కారం కాదా..? ఒకవైపు కాగితాలపై పర్మిషన్, మరోవైపు నిజజీవితంలో అక్రమం అంటూ ప్రజలు మండిపడుతున్నారు.

లి అధికారుల నేతృతం లేకుండా ఇలాంటి ధైర్యం సాధ్యమా..? అని బడంగ్ పేట్ ప్రజలే ఇప్పుడు పెద్ద ప్రశ్న వేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ కళ్లముందే ఈ నిర్మాణం సాగుతుంటే, వీరు ఏ పనికోసం కూర్చున్నారు. లేక ఈ అక్రమాలకుగా మారారా..? అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల ప్రాణాలు ప్రమాదంలో

లిఇలాంటి అక్రమ భవనాలు ఎప్పుడు కూలిపోతాయో, ఎప్పుడు ప్రాణనష్టం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. కానీ నిర్మాణదారులు లాభాల కోసం, అధికారులు మౌనంలో కూర్చుని ప్రజల ప్రాణాలతో పందెం ఆడుతు న్నారు. ఒక అనుమతి %-% మూడు అంతస్తులు... కానీ వాస్తవం %-% నాలుగు ఐదు ఆపైన అంతస్తులు... ఇదేనా పట్టణ ప్రణాళిక నియంత్రణ, అంటూ కాలనీ వాళు

ౢ గట్టిగా ప్రశ్నిస్తున్నారు.

ప్రజల డిమాండ్ స్పష్టం

లిఇలాంటి అక్రమ కట్టడాలను వెంటనే కూల్చకపోతే, మున్సిపల్ శాఖ విశ్వసనీయత పూర్తిగా కూలిపోతుందని నగర వాసులు, కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు. బాధ్యులైన టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్పై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.చట్టం అందరికీ ఒకటే అయితే, ఈ అక్రమాలకు ఎందుకు..? పర్మిషన్ మూడే... నాలుగోది ఆ పైవి ఎవరి ఇష్టం మీద



అంటూ ప్రజల ఆగ్రహం అగ్నిజ్వాలలా మండి పడుతున్నారని, పలువురు కాలనీవాసులు వ్యక్తం చేశారు. లిఅనుమతిలేని నిర్మాణాలపై కఠిన చర్యలు %-% టౌన్ ప్లానింగ్ అధికారిలిబడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని టౌన్ ప్లానింగ్ అధికారి స్పష్టం చేశారు.ఇప్పటికే మా దృష్టికి వచ్చిన అనుమతిలేని నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేశామని, అయినా కూడా నిబంధనలు ఉల్లంఘించిన వారు, పై అధికారుల ఆదేశాల మేరకు తగిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.ననిబంధనలు ఉల్లంఘించే యజమానులపై ఎటువంటి సడలింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారి హెచ్చరించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి -అర్హత కలిగిన రైతులకు రుణాలు అందిస్తాం**



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22): రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అర్హత కలిగిన రైతులకు దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేస్తాం అని కందుకూరు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. సోమవారం సహకార సంఘం కార్యాలయంలో పద్మ గౌడ్, ధనంజయ, ప్రవీణ్ రైతులకు 21 లక్షల దీర్ఘకాలిక రుణాల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అధిక రుణాలు అందజేస్తుందన్నారు. రైతులకు యూరియా కొరత రాకుండా ఇప్పటికే మండలానికి నాలుగు లారీల యూరియా బస్తాలు తీసుకువచ్చి రైతులకు అందజేయడం జరిగిందన్నారు. రైతులకు ఎలాంటి లోటు పాటు లేకుండా చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి, సిబ్బంది మహేష్, పర్వతాలు పాల్గొన్నారు.

### రావి ర్యాల లో 30 లక్ష లతో అదనపు గదుల నిర్మాణంకు భూమి పూజ

**- ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:22): మండల పరిధిలోని రావి ర్యాల లో నీ పాఠశాల లో 4 గదుల నిర్మాణం కు సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా 30 లక్ష ల నిధులు మంజూరు చేసిన మన ఎమ్మెల్యే శంకర్ ఈ రోజు భూమి పూజ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్నా ఈ పని కావాలని అన్న దృష్టికి తీసుకుని వెళ్లి చెప్పడంతో పాటు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు అని ఆయన అన్నారు. ఇప్పటికీ మన రావి ర్యాల కు ఎన్నో నిధులు మంజూరు చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### జి వి ఎస్ తల పెట్టిన ముఖ్యమంత్రి ఇళ్లు ముట్టడి కార్యక్రమంలో జి వి ఎస్ కార్యకర్తల అరెస్ట్

**- ప్రశ్నించే గొంతులను నొక్కుతున్న ప్రభుత్వం**




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెం బరు: 22): రాష్ట్ర వ్యాప్తంగా తల పెట్టిన లబాడి హక్కుల పోరాట సమితి, జి వి ఎస్ కార్యకర్తల ను పోలీసులు ముందస్తు అరెస్ట్ లు చేస్తున్నారు అని షాద్ నగర్ నియోజక వర్గ ఎల్ ఎచ్ పి ఎస్. నాయకుడు మోతీలాల్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తే ఉద్యమాలు అగవని మోతీలాల్ నాయక్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఎన్ని సార్లు అరెస్టులు చేయించిన మా ఉద్యమం ఆగదని ఆయన తెలిపారు. మాకు న్యాయం జరిగే వరకూ తెల్లం వెంకట్ రావు, సోయం బాబు రావు లను వెంటనే కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసే వరకు ఈ ఉద్యమము ఆగదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ ము స్పందించి వెంటనే వారిని సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.

# సెప్టెంబర్ 22 నుంచి సామాన్యులకు పండగే...

● 400 వస్తువుల ధరలు తగ్గింపు ● ప్రధానమంత్రి మోడీకి

**ధన్యవాదాలు తెలిపిన బీజేపీ సీనియర్ నాయకుడు జూపల్లి నరేష్**

కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):

సామాన్య ప్రజల ఖర్చుల భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గృహోపకరణాలు, నిత్యావసరాలు, వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు సహా దాదాపు 400 వస్తువులపై జీఎస్టీ తగ్గింపు అమలు చేసింది. ఈ నిర్ణయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, బీజేపీ సీనియర్ నాయకుడు జూపల్లి నరేష్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ రేట్లు అమలు

ఇకపై జీఎస్టీ కేవలం 5% లేదా 18% శ్లాబ్‌లలోనే ఉండనుంది. వంటగది నుండి కారు, టీవీ, ఫ్రిడ్జ్ వరకు అన్ని వస్తువుల ధరలు తగ్గనున్నాయి. పాలు, నెయ్యి, వెన్న, పప్పులు, బియ్యం, పిండి, సబ్బులు, షాంపూలు, టూత్‌పేస్ట్, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్ వంటి సాధారణ నిత్యావసరాలన్నీ చౌకగా మారనున్నాయి. ఇప్పటికే మదర్ డైరీ, అమూల్, ఐటీసీ వంటి సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించాయి.

చౌకగా లభించే వస్తువులు:

పాలు, నెయ్యి, వెన్న, పనీర్, రొట్టెలు, పాపడ్, బిస్కెట్లు, పాస్తా, నూడుల్స్, మసాలా పొడులు, టీ%-%కాఫీ, టూత్‌పేస్ట్, టూత్ బ్రష్, సబ్బులు, షాంపూలు,



హెయిర్ ఆయిల్, షేవింగ్ ఉత్పత్తులు, సిరామిక్ పాత్రలు, డ్రై ఫ్రూట్స్, చాక్లెట్, ఐస్ క్రీం, సూప్‌లు, కూరగాయల రసాలు, ఫ్రిడ్జ్, టీవీ, వాషింగ్ మెషీన్, ఏసీ, మిక్సర్, ఇస్త్రీ పెట్టె, హోమ్ అప్లయెన్సెస్, బైక్స్ (350%ఎ%సి వరకు), స్కూటర్లు, ఆటోలు, విద్యుత్ వాహనాలు, బస్సులు, ట్రక్కులు, ట్రాక్టర్ విడిభాగాలు, టైర్లు తదితరాలు.

ధరలు పెరిగే వస్తువులు: పాన్ మసాలా, పొగాకు ఉత్పత్తులు, కార్బోనేటెడ్ పానీయాలు, మొక్కల ఆధారిత పాల పానీయాలు, బొగ్గు ఉత్పత్తులు, మెంథాల్, 350%ఎ%సి పైబైక్స్, %ాఖుం%లు, లగ్జరీ కార్లు, రివాల్వర్లు, ప్రైవేట్ జెట్లు, హెలికాప్టర్లు, షిప్స్ వంటివి.

జూపల్లి నరేష్ మాట్లాడుతూ,...

"సామాన్య ప్రజల భారం తగ్గించే విధంగా ప్రధానమంత్రి మోడీ గారు తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం. పాలు నుండి కారు వరకు అన్ని రంగాలలో ధరలు తగ్గడం వల్ల ప్రజలకు నిజమైన పండగ వాతావరణం ఏర్పడుతుంది. ఇది ప్రజలందరికీ ఉపయోగపడే ప్రజానుకూల నిర్ణయం" అని ఆయన అన్నారు.

# అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో శరన్నవరాత్రులు ప్రారంభం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) :

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు బాల త్రిపురసుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయంలో ఈ మేరకు గాయత్రి తత్వానంద ఋషి ఆధ్వర్యంలో గోపూజ, ధ్వజారోహణతో సహా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయి రెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, చిన్న



నర్సింహా గౌడ్, కొంతం శంకర్ రెడ్డి, కొంతం అంజి రెడ్డి, బోయపల్లి సత్తి రెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, సామల సందీప్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిక్కు నాయక్, సామల బుచ్చిరెడ్డి రెడ్డి, అబ్బవతి నర్సింహా, బాలగొని శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, తావు నాయక్, సింగిరెడ్డి బాల్ రెడ్డి, యంజాల భాస్కర్ గౌడ్, నల్లవెల్లి రమేష్, శంకర్ గౌడ్, రామ్ రెడ్డి, దర్పబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, యంజాల శంకర్ గౌడ్, సామల కొండల్ రెడ్డి, పాశం లక్ష్మణ్ యాదవ్, ప్రదీప్, సందీప్ యాదవ్, రఘురాం, అర్జున్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.ఆలయ అర్చకులు కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నాగారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏకగ్రీవం

● గోధుమకుంట శివాలయంలో ఘనంగా మహాసభ

● బంగారు నర్సింగరావు అధ్యక్షుడిగా ఎన్నిక

కీసర,మేజర్ (సెప్టెంబర్,22):



నాగారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి : కట్ల జంగయ్య.



నాగారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బంగారు నర్సింగరావు.

నాగారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నికలు సోమవారం ఘనంగా జరిగాయి. గోధుమకుంట శివాలయం వద్ద విస్తృతస్థాయి సమావేశం, మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ కీసర మండల నాయకుడు బంగారు నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. మున్సిపల్ కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్లు కల్పించాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మిక కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గుర్తింపు కార్డులు జారీ చేసి,



ఉన్నతాధికారులు%-%సూపర్వైజర్ల వేధింపులను అరికట్టి కార్మిక హక్కులను కాపాడాలని అన్నారు.

ఈ సమావేశంలో సిఐటీయూ నాయకులు సిహెచ్ అశోక్, దమ్మైగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఉపాధ్యక్షులు ముక్కెర కృష్ణ, కోశాధికారి మోత్కుపల్లి రాములమ్మ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

నూతన కమిటీ: అధ్యక్షుడు-బంగారు నర్సింగరావు, ఉపాధ్యక్షులు%-%బి. శ్రీను, జాన్ మోషా, ఎమ్. భాగ్యమ్మ, ప్రధాన కార్యదర్శి-%కట్ల జంగయ్య, సహాయ కార్యదర్శులు%-%సిహెచ్ ఐలయ్య, ఎం. అశ్విని, ఎన్. స్వామి, కోశాధికారి%-%పి. లలిత, సంయుక్త కార్యదర్శులు%-%ఎమ్. శ్రీకాంత్, కే. నీరజ, జి. శివ, కమిటీ సభ్యులు%-%పోశయ్య, బిక్షపతి, సిహెచ్ సురేష్, గ్యార మైసయ్య, పుష్పలత, పెంటమ్మ, బొల్లి అరుణ, లక్ష్మీ నరసింహా, ఎమ్. మన్నెమ్మ, మహంకాళమ్మ, పెంటమ్మ తదితరులు.

ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రాంపల్లి%-%దాయరా, కరీంగూడా, గోధుమకుంట ప్రాంతాల మున్సిపల్ వర్కర్స్, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## దసరాకు ఊరెళ్ళితే...
## పోలీసులకు సమాచారం ఇవ్వండి....

● దసరా సెలవులలో మీ పిల్లలకు వాహనాలు ఇవ్వకండి.....

● వాగులు వంకలు నిండి ఉన్నాయి జాగ్రత్తలు పాటించి చర్యలు తీసుకోండి ● దసరాకు ఊరు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలి... ● కరణ్ కోట్ ఎస్సై వినోద్ రాథోడ్




తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 22):దసరా పండగ సెలవుల్లో ఊరికి వెళ్లే ప్రజలు పోలీస్ శాఖ సూచించిన జాగ్రత్తలను పాటించాలని ఎస్ఐ వినోద్ రాథోడ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... దసరా సెలవులను పురస్కరించుకొని గ్రామస్థులు చాలా వరకు వేరే ఊరికి వెళ్తుంటారని, ఆ సమయం లో తమ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ప్రజలు జాగ్రత్తలు తప్పక పాటించాలని సూచించారు.నగలు, డబ్బులు ఇంట్లో పెట్టకుండా బ్యాంకులో భద్రపరచుకోవాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ శాఖ కు సమాచారం అందించాలని కోరారు. పండగ సందర్భంగా గొర్రెలు, మేకల దొంగతనాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయని, పెంపకందారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

దసరా సెలవులలో మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి

కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధి ఉన్న గ్రామాలలో దసరా సందర్భంగా పాఠశాలలకు సెలవులు కావడంతో తల్లిదండ్రులు వారి వారి పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.విద్యార్థులకు వాగులు వంకల వద్దకు పోకుండా సూచనలు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు.

## పెద్దేముల్‌కు తొమ్మిది మంది జీపీఓలు

● తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



పెద్దేముల్ మండలానికి నూతనంగా వచ్చిన జీపీఓలతో మాట్లాడుతున్న ఎమ్మార్వో వెంకటేష్ ప్రసాద్

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 22):

పెద్దేముల్ మండలానికి తొమ్మిది మంది జీపీఓలు వచ్చారని పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. సోమవారం పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో వారితో సమావేశం అయ్యారు. మొత్తం 14 మంది జీపీఓలు పెద్దేముల్ మండలానికి కావలసి ఉండగా ప్రభుత్వం తొమ్మిది మందిని నియామకం చేసినట్లు తెలియచేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా నియామకం అయిన జీపీఓలు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు.ప్రజల సమస్యలు ముందుండి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంక వారిని ఏ గ్రామాలకు నియమించలేదని, త్వరలో వారిని గ్రామాలకు కేటాయించడం జరుగుతుందన్నారు. వారు ఎక్కడి నుండి వచ్చారు, గతంలో ఎక్కడ పనిచేశారన్న దానిపై తహసీల్దార్ వివరంగా తెలుసుకున్నారు.

## వెంకటాపూర్ డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ కమిటీ ఎన్నికపై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(సెప్టెంబర్, 22):**

వెంకటాపూర్ డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్ లోకొంత మంది అడ్డదారిలో అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్లాట్ల యజమానుల నుండి వివిధ రూపాలలో వసూలు దందా నడిపిస్తున్నారని టి రాజేష్ కుమార్, సయ్యద్ యాసిన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్లో గత ప్రభుత్వం 720 మంది లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లు అందించిందని, యజమానులందరితో కాకుండా కొంత మంది దాదాపు 60 మంది ఎవరికి ఎలాంటి సమాచారం లేకుండా ఎన్నికలు పెట్టుకొని మౌలిక వసతులు, తదితర సమస్యల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, లెక్కలు అడిగితే దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి విషయమమై పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, దీనిపై కోర్టుకు వెళ్లడంతో అడ్డదారులలో ఎన్నికైన కమిటీ సభ్యులను అక్టోబర్ 6న కోర్టుకు హాజరుపరచాలని సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఉత్తర్వులు పంపించారని వారు తెలిపారు.

## సూర్యనగర్ కాలనీలో సన్దహర్శించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ ఎంపీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ షేక్‌పేట్ డివిజన్‌లోని సూర్యనగర్ కాలనీను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విని వెంటనే, త్వరలోనే మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు డి. సత్యనారాయణ, నిజాం ఉద్దీన్, ఖాజా అన్వర్ జునాది, సయ్యద్ మజీద్ ఉద్దీన్, సాజిర్, నవాజ్ ఖాన్ మొహిన్, అఫ్రోజ్, మక్బూల్, ఒమర్, అజీజ్, ముజీబ్, రమేష్, ఇక్బాల్, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాధవ నగర్ కాలనీలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మద్ది కరుణాకర్ రెడ్డి దంపతులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో దుర్గామాత శరన్నవ ఉత్సవాలు సందర్భంగా శ్రీరామ్ సేన నిర్వాహకులు శేఖర్ రెడ్డి, మనోహర్, కార్తీక్ ముదిరాజ్ ,భావేష్ కుమార్ ,దీపక్ ముదిరాజ్ ,చైతన్య రెడ్డి,బన్నీ ల ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ దుర్గామాత మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్య క్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కరుణాకర్ రెడ్డి దం పతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ,గోగు శేఖర్ రెడ్డి, ఎమ్మ భాష, బత్తుల శ్రీనివాస్ రెడ్డి, మద్ది సురేఖ రెడ్డి ,ఊరుకొండ రమాదేవి, బి అనిత రెడ్డి ,జ్యోతి రెడ్డి ,గోగు వానిరెడ్డి, ఆండాలు ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి డివిజన్ హెచ్ఎల్ కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



బతుకమ్మతో చిన్నారి సాన్వీ



బతుకమ్మతో చిన్నారి అధ్యా

# ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):బాలాపూర్ మండల్, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఐదు గంటలకు విశ్వక్సేన పూజలతో పుణ్యాహవాచనము, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మురళీకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం నరేష్ గౌడ్, డైరెక్టర్లు చీమల దారి చెన్నయ్య, గొండ్యాల శేఖర్, ఎలగపల్లి అనిత, కానుగల భాస్కర్, గురుజని రాధిక, ఉండేకారి సుధీర్ కుమార్, నాయకులు లాల్ సతీష్ గౌడ్, విజయ్ గౌడ్, మామిడిపల్లి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగకు ఊరెళ్తున్నారా...

### జాగ్రత్తలు పాటించండి: ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ సందర్భంగా ఊరికి వెళ్తున్న వారికి కొన్ని ముఖ్య సూచనలు చేశారు.దసరా పండుగ సందర్భంగా స్కూళ్లకు సెలవులు ఉండడంతో ప్రజలు ఇంటికి తాళాలు వేసి తమ సొంత ఊర్లకు వెళుతూ ఉంటారు. అయితే ఊర్లకు వెళ్లేవారు తమ విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బు పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సాధారణ రోజుల కంటే ఇలాంటి సందర్భాలలో దొంగతనాలు అధికంగా జరుగుతాయని తెలిపారు. ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్ళవలసిన పరిస్థితి ఉంటే తగు జాగ్రత్తలు తీసుకొని, తమ ఇంటి పరిసరాలలో ఉన్న సీసీ కెమెరాలపై నిఘా ఉంచి, తమ చుట్టుపక్కల ఉన్నవారికి సమాచారం అందించాలన్నారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని తెలిపారు. పై సూచనలను పాటించి, దొంగతనాల నివారణను అరికట్టాలని పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

### మారంరెడ్డి థామస్‌రెడ్డికి మాజీ ఎంపిపి, మాజీ కోఆప్షన్ సభ్యులు నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మారంరెడ్డి థామస్‌రెడ్డి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందారు. ఈమేరకు సోమవారం కొత్తబ్రాహ్మణపల్లిలో నిర్వహించిన కార్యక్రమానికి మండల మాజీ ఎంపిపి దుగ్గింపూడి మర్రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, స్థానిక నాయకులు హాజరై థామస్‌రెడ్డి చిత్రపటంకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు మారంరెడ్డి సురేష్‌రెడ్డి, కోడలు కస్తూరి, కుటుంబీకులను ఓదార్చి మనో ధైర్యం కల్పించారు. నివాళులర్పించినవారిలో స్థానిక నాయకులు ఏరువ దత్తంరెడ్డి, నాగయ్య, లూర్ధురెడ్డి, సుధీర్, సుధాకర్‌రెడ్డి, శౌరెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్రామాలాభివృద్ధికి కృషి : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22)ః చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి, కిష్టాపూర్ గ్రామాల్లో ఎంపీ నిధులు రూ. 10లక్షలతో సీసీ రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాలాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి గ్రామానికి ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్, జిల్లా మాజీ కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, ధార్మికశాఖ జిల్లా అధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొబ్బిలి కుమార్‌గౌడ్, నాయకులు శర్వలింగం, జయశంకర్‌గౌడ్, ఆంజనేయులు, ఉమాశంకర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, బర్ల కృష్ణ, శ్రీనివాస్, మనోహర్, మధుసూదన్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, జయసింహారెడ్డి, శ్రీశైలం, సత్తయ్య, మహేందర్, జైపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్, పెద్దోళ్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

# నేడు ద్విచక్రవాహనం వేలం పాట

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22)ః ప్రొహిబిషన్, ఎక్సైజ్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో నేడు ద్విచక్రవాహనం వేలం పాట ఉంటుందని ఎక్సైజ్ సీఐ శ్రీలత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు చేవెళ్ల ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఈ వేలం పాట ఉంటుందని, ఆసక్తిగలవారు సకాలంలో పాల్గొన్నాలని సూచించారు.

# వ్యాయామంతోనే శారీరక దృఢత్వం



మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22) : శారీరక దృఢత్వానికి ప్రతి ఒక్కరి నిత్య జీవితంలో వ్యాయామం అంతర్భాగం కావాలని పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో వ్యాయామ శాల (జిమ్)ను మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్ పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అన్నారు. నిత్య జీవితంలో ప్రతిఒక్కరూ రోజులో 30 నిమిషాలు వ్యాయామానికి కేటాయిస్తే వారికి ఎటువంటి ఆరోగ్య సమస్యలుత రావని తెలిపారు. వ్యాయామం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంగళ్ల యాదయ్య, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ యూసుఫ్ అలీ, ఎండీ సలాం ఆజాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేష్, మాజీ డైరెక్టర్ ఎండీ జానీపాష, సీపీఎం నాయకులు పులగల గోపాల్, జిమ్ నిర్వాహకులు ఎండీ గాలాబ్బాయి, ఎండీ జహంగీర్, ఎండీ గప్పార్, గ్రామస్థులు గడిమల్ల చంద్రయ్య, వెదిరే రమణారెడ్డి, కంబాలపల్లి భాస్కర్, భాషయ్య, మాసయ్య , సికిందర్ రెడ్డి, పున్నం రాము, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 22):మాడ్గుల శివారులో ఫిల్టర్ ద్వారా కృత్రిమంగా తయారుచేసిన ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గుర్తించి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు మాడ్గుల సి.ఐ వేణుగోపాల్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం మాడ్గుల శివారులో ఫిల్టర్ ద్వారా కృత్రిమ ఇసుక తయారుచేసి తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల యజమానులతో పాటు కృత్రిమ ఇసుకతయారికి సహకరించిన బోర్ యజమానిపై, కూలీలపై కేసులు నమోదు చేసి కృత్రిమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను, కృత్రిమ ఇసుక తయారికి ఉపయోగించిన ఫిల్టర్ పైపులను స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ వివరించారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్



అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న బిజెపి నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):
దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సేవపక్ష కార్యక్రమంలో భాగంగా బిజెపి కుల్కచర్ల మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహనీయుల విగ్రహాలను శుభ్రం చేసి రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ హాజరై మాట్లాడారు.. నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి సోమవారం స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, మండల ఎంపీటీసీల కో-కన్వీనర్ గాదె మల్లేష్, కిసాన్ మోర్చా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బోయిని భీమయ్యా, బీజేవైఎం కన్వీనర్ గడుసు మహిపాల్, ఉపాధ్యాక్షులు కొండా అంజి, రాజు, కార్యదర్శి రామచంద్రయ్య, బీజేపీ నాయకులు కుమ్మరి గోపాల్, శ్రీశైలం, రాములు, ప్రవీణ్, శాగంటి నర్సింహులు, కృష్ణయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై చెత్తను శుభ్రం చేస్తున్న బిజెపి నాయకులు

# అదిలాబాద్ విద్యార్థి సాయి తేజ జాదవ్ ఆత్మహత్య...

### ర్యాగింగ్ వేధింపులపై గోర్ బంజారా హక్కుల సాధన సమితి ఆగ్రహం



**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 22):** అదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌కు చెందిన నార్నూర్ మండలం నల్గొండ గ్రామానికి చెందిన సాయి తేజ జాదవ్ ఘట్కేసర్‌లోని మేడిపల్లి సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నాడు. సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో వేధింపులకు గురి చేసి, మందు తాగమని బలవంతం పెట్టి బార్‌కు తీసుకెళ్లి దాదాపు రూ.10 వేల బిల్లు చేసి మొత్తాన్ని తనే చెల్లించాలని ఒత్తిడి చేసినట్లు సమాచారం. ఈ అవమానం తట్టుకోలేక సాయి తేజ జాదవ్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై గోర్ బంజారా హక్కుల సాధన సమితి సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంఘం వ్యవస్థాపకుడు వినోద్ జాదవ్ మాట్లాడుతూ...,
"తెలంగాణ రాష్ట్రంలో గిరిజన, షెడ్యూల్ కాస్ట్ వర్గాలపై దాడులు, వేధింపులు ఎన్నోసార్లు చోటుచేసుకున్నాయి. ఇప్పటికీ అదే దుస్థితి కొనసాగుతోంది. గిరిజన బిడ్డ సాయి తేజ జాదవ్ కు న్యాయం జరగాలి. నిందితులపై తక్షణం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గోర్ బంజారా హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాము" అని హెచ్చరించారు. సాయి తేజ జాదవ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని సంఘం స్పష్టం చేసింది.

# ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### : అదనపు కలెక్టర్ రాధికగుప్తా

- జాప్యం లేకుండా దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలి
- తిరస్కరణకు కారణాలు తప్పనిసరిగా తెలియజేయాలి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, సెప్టెంబర్, 22):
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజలు ప్రజావాణిలో సమర్పించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, జాప్యం లేకుండా సత్వర పరిష్కారం చేయాలని అదనపు జిల్లా కలెక్టర్ రాధికాగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 95 దరఖాస్తులను అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ జెవెల్బీ హరిప్రియలతో కలిసి స్వీకరించారు.

ఈ సందర్భంగా రాధికగుప్తా మాట్లాడుతూ – "ఎంతో వ్యయ, ప్రయాసలతో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తారు. వారి నమ్మకాన్ని



నిలబెట్టడం మనందరి బాధ్యత. కాబట్టి స్వీకరించిన అర్జీలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలి. తిరస్కరించే దరఖాస్తుల విషయంలో మాత్రం తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా దరఖాస్తుదారులకు తెలియజేయాలి," అని స్పష్టం చేశారు. అలాగే, అన్ని దరఖాస్తులపై తీసుకున్న చర్యలను ఆన్‌లైన్‌లో వెంటవెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ నగర్ కాలనీలో ఓపెన్ జిమ్ ప్రారంభం..

- ముఖ్య అతిదిగా పాల్గొన్న మాజీ మేయర్ అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్





**మేడిపల్లి, మేజర్ న్యూస్( సెప్టెంబర్ 22):** బోడుప్పల్ నగర్ పాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ రాజేష్ నగర్ కాలనీ లో ఓపెన్ జిమ్ ప్రారంభోత్స వానికి నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,స్థానిక మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం శివదుర్గ కాలనీలలో 40 లక్షల నిధులతో నూతన డ్రైనేజీకి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనతికాలం లోనే ఒకటవ డివిజన్లో శర వేగంగా అభివృద్ధి చెందిందన అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన భాద్యత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజి కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,నాయకులు రంగ బ్రహ్మన్న ,కొత్త గోపాల్ గౌడ్, కుర్రి శివశంకర్, ఏర్పుల మహేష్,రాసాల కుమార్ యాదవ్,బింగి శ్రీకాంత్, గండు హరీష్,బింగి యోగేష్ యాదవ్,వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, స్థానిక మహిళలు,కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రాజరత్నం



విత్తనాలను పంపిణీ చేస్తున్న వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రాజరత్నం

**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 22):** రైతులు సబ్సిడి విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి రాజరత్నం అన్నారు. సోమవారం కొడంగల్ మండలంలోని పెద్దనందిగామ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం కింద రైతులకు వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులను సాధించాలన్నారు. నూనె గింజల ఉత్పత్తి పెరిగితే ఆదాయం రెట్టింపు అవుతుందని సూచించారు. అదే విధంగా ఎరువుల వినియోగం, పంట సంరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శంకర్‌రాథోడ్, మండల వ్యవసాయ అధికారిణి తులసి, ఏఈవోలు అశ్విని, సుమ, రాజు, ఐసాక్ హెరాల్డ్, శ్రీపతి, పంచాయతీ కార్యదర్శి డేవిడ్, గ్రామస్థులు సంజీవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాల త్రిపుర దేవి అవతార మెత్తిన – తుల్జా భవాని మాత

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 22):
మండల పరిదిలోని పెద్దేముల్‌తండాల్లో తుల్జా భవాన్ని దేవాలయంలో షరణు నవ రాత్రులో భాగంగా సోమవారం తుల్జా భవాన్ని మాతకు పూజారి రాజు పంతులు, గ్రామస్థులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవ రాత్రులో భాగంగా తుల్జా భవాన్ని అమ్మవారిని బాల త్రిపుర సుందరి దేవి అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. సుమారు పది సంవత్సరాల నుండి నవ రాత్రుల ఉత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గోనడంతో పాటు , నవ రాత్రులో భాగంగా ప్రత్యేక పూజలు చేయించుకోవచ్చని పూజారి పంతులు భక్తులకు తెలియచేశారు.పెద్దేముల్ తండాకు చెందిన ప్రభుత్వ ఉపాద్యాయుడు మేహన్‌సింగ్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు అధ్వర్యంలో తండాలో సుమారు 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు.అప్పటి నుండి నవ రాత్రి ఉత్సవాలతో పాటు శ్రావణ మాసం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఎవరైన పాల్గోన వచ్చని రాజు పంతులు తెలియచేశారు.



# చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- మొదటి రోజు మహాలక్ష్మి అవతారంలో అమ్మవారి దర్శనం



కీసర, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 22):శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ఫౌండర్ అండ్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతులమీదుగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఉత్సవాలను ప్రారంభించారు. మొదటి రోజు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చి కరుణ కటాక్షాలు కురిపించారు. ఈ సందర్భంగా, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ %-% నవరాత్రి ఉత్సవాలను ప్రతిసంవత్సరం మరింత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ట్రస్ట్ కట్టుబడి ఉందని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త శ్రీహరి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.